నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

చర్చ — తెలంగాణ దిన పత్రిక

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అక్షర రూపం దాల్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో బ్యూరో, జిల్లాల, నియోజకవర్గ స్థాయిల్లో మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు ఉత్సహావంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 23 సంచిక : 06
ఆదివారం, సెప్టెంబర్ 28, 2025 , పేజీలు - 12 వెల: 2/-

## కుట్రపూరిత చర్యలతోనే
# ఎంజిబిఎస్ మునక

**వరద ప్రమాదం ఉన్నా వదలని జంటజలాశయాల నీరు**

**పరివాహక ప్రజలను భయానికి గురిచేసేందుకు గేట్లు ఎత్తివేత**

**మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు**



**హైదరాబాద్,సెప్టెంబర్27:** సీఎం రేవంత్‌రెడ్డి పథకం ప్రకారమే ఎంజీబీఎస్‌ను ముంచారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. మూసీ ప్రాజెక్టు కోసమే సీఎం కిరాతకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరద హెచ్చరికలు ఉన్నా జలాశయాల నుంచి నీరు విడుదల చేయలేదని, ఉద్దేశ పూర్వకంగానే జంట జలాశయాల నుంచి నీరు వదల్లేదని ఆక్షేపించారు. మూసీ ప్రాంత వాసులను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని విమర్శించారు. ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎంజీ బస్టాండ్ ఎందుకు మునిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇకపోతే ఏ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత బాకీ పడ్డదో.. రేవంత్ సర్కార్‌ను నిలదీసి అడిగేందుకే ఈ బాకీ కార్డులకు రూపకల్పన చేశామని బీఆర్ఎస్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల నుండి క్షేత్ర స్థాయి నాయకుల వరకు, అందరం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఈ బాకీ కార్డులను తీసుకెళ్లి ఇస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల చేసిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టి, ప్రజలను చైతన్య పరిచేందుకు ఈ బాకీ కార్డుల ద్వారా వినూత్న నిరసన కార్యక్రమం, ప్రచారం చేపట్టినట్లు- పేర్కొన్నారు. 100 రోజులు కాదు 700 రోజులైనా హామీలు అమలు చేయడం లేదు. వివిధ వర్గాలకు ఎంత బాకీ ఉన్నారో ఇందులో వివరించాం. 8 లక్షల పెండ్లిలు అయ్యాయి.. ఇప్పటి వరకు తులం బంగారం జాడనే లేదు. మిగతా2లో...

## సాంకేతిక నైపుణ్యంతోనే
# ఉద్యోగావకాశాలు

**ఇంగ్లీష్ ఒక్కటే ఉంటే ఉద్యోగం రాదు**

**యువతలో స్కిల్స్ కోసమే టాటా కన్సల్టెన్సీతో చర్చలు**

**వారి సహకారంతోనే ఎటిసి సెంటర్లు ఏర్పాటు**

**స్కిల్ ఉంటే జపాన్, జర్మనీల్లో ఉద్యోగావకాశాలు**

**మల్లేపల్లి ఎటిసి సెంటర్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్**





**హైదరాబాద్,సెప్టెంబర్ 27:** కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దని రేవంత్‌రెడ్డి సూచించారు.

మిగతా2లో...

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

**36 మంది మృతి..పలువురికి తీవ్ర గాయాలు**

**మృతుల్లో ఆరుగురు చిన్నారులు ఉన్నట్లు గుర్తింపు**

**క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు**

**ఘటనపై సిఎం స్టాలిన్ ఆగ్రహం..సహాయక చర్యలకు ఆదేశం**

**ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి**






# 16న ప్రధాని మోడీ రాక
## - కర్నూలులో జిఎస్టీపై ర్యాలీ

**అమరావతి, సెప్టెంబర్ 27:-** ప్రధాని నరేంద్ర మోదీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోదీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోదీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

# హైదరాబాద్ వరద బాధితులకు అండ

**జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం**






## ఉధృతంగా ప్రవహిస్తున్న
# మూసీ

**పరివాహక ప్రాంత ప్రజలకు హెచ్చరిక**

**గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వరద**

**మూసీ ప్రాంతాల్లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన**

**ఎంజిబిఎస్ సందర్శించి పరిస్థితిపై ఆరా**



**హైదరాబాద్,సెప్టెంబర్27:** భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో మూసీనది ఉధృతంగా ప్రవహిస్తున్నది. హిమాయత్‌సాగర్ గేట్లు- ఎత్తడంతో మూసీకి వరద పోటెత్తింది. దీంతో బాపూఘాట్ నుంచి దిగువ ప్రాంతాలను వరద ముంచెత్తింది. పురానాపూల్ వద్ద 13 అడుగుల మేర ప్రమాదకరంగా మూసీ ప్రవహిస్తున్నది. ఎంజీబీఎస్‌ను వరద చుట్టుముట్టింది. బస్టాండ్ లోపలికి వెళ్లే రెండు బ్రిడ్జిలపై నుంచి వరద ప్రవహించింది. బస్టాండ్‌లో ప్లాట్‌ఫామ్‌లు వరద నీటితో మునిగిపోయాయి. చాదర్‌ఘాట్ లోయర్ బ్రిడ్జి పైనుంచి మూసీ వరద ప్రవహిస్తున్నది. ముసారంబాగ్ బ్రిడ్జి పైనుంచి మిగతా2లో...

# ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

**ఓట్ చోరీపై గ్రామాల్లో సంతకాల సేకరణ**

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్,సెప్టెంబర్27:** ఓటు చోరీతోనే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. అదే ఓటు చోరీతో మూడోసారి కూడా ప్రధాని కాగలిగారని, ఓటుచోరీ జరిగిందనడానికి మిగతా2లో...

# బిసి రిజర్వేషన్లపై జివో

**- హైకోర్టులో విచారణ**







## తెలంగాణ పెట్టుబడులకు
# గమ్యస్థానం

**ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయి**

**ప్రపంచ నగరాలతో పోటీపడుతున్న హైదరాబాద్**

**టూరిజం కంక్లేవ్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

## తెలంగాణలో పలువురు
# ఐపిఎస్‌ల బదిలీ

**నగర పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్**

**హోంశాఖ ప్రత్యేక కార్యదర్శిగా సివి ఆనంద్**

**ఆర్టీసీ ఎండిగా నాగిరెడ్డి నియామకం**



# హైదరాబాద్ వరద బాధితులకు అండ

## ● జనసేన కార్యకర్తలకు పవన్ ఆదేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 27:- హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవాలని అభిమానులకు ఏపీ డిప్యూటీ- సీఎం, సినీనటుడు పవన్ కల్యాణ్ సూచించారు. జనసేన తెలంగాణ నాయకులు, శ్రేణులకు ఈమేరకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు ధైర్యం చెప్పి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయని చెప్పారు. మూసీ వరద కారణంగా ఎంజీబీఎస్‌తో పాటు- పరిసరాలు నీటమునిగాయని పేర్కొన్నా రు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందని వివరిం చారు. ప్రభుత్వ సూచనలు, వాతావరణ హెచ్చరికలను ప్రజలు అనుసరించాలని సూచించారు

# తెలంగాణలో పలువురు ఐపిఎస్‌ల బదిలీ

హైదరాబాద్, సెప్టెంబర్ 27:- తెలంగాణలో భారీగా ఐపీఎస్, ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 23 మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. హైదరాబాద్ కమిషనర్‌గా సజ్జనార్‌ను..హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. ఆర్టీసీ ఎండిగా ఉన్న సజ్జన్నార్ తిరిగి నగర కమిషనర్‌గా నియమితులు అయ్యారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్, ఫౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్ర, గ్రేహౌండ్స్ ఆక్టోపస్ అదనపు డిజీగా అనిల్ కుమార్, మల్టీజోన్ 2 ఐజీగా డీఎస్ చౌహన్, విపత్తు నిర్వహణ, ఫైర్ డీజీగా విక్రమ్ సింగ్ మాన్ హైదరాబాద్ నేర విభాగ అదనపు సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ జాయింట్ కమిషనర్‌గా తఫ్సీర్ ఇక్బాల్, సిద్దిపేట కమిషనర్‌గా ఎస్.ఎమ్ విజయ్ కుమార్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, నారాయణపేట ఎస్పీగా జి. వినీత్, ఎల్బీనగర్ డీసీపీగా బి. అనురాధ, ఏసీబీ జాయిం ట్ డైరెక్టర్‌గా సీహెచ్ ప్రవీణ్ కుమార్, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, వెస్ట్ జోన్ డీసీపీగా సీహెచ్ శ్రీనివాస్, మాదాపూర్ డీసీపీగా రితు రాజ్, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ వైస్ ఛైర్మన్‌గా రవి గుప్తా నియమితులయ్యారు. తెలంగాణ డీజీపీగా ఇప్పటికే బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం నియమి ంచింది. అయితే, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తీరు ఇటీవల వివాదాస్పదంగా మారింది. దీంతో అతడిపై తాజాగా బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్‌గా హరితను నియమించారు. ఇక, హైదరాబాద్ సీపీగా పని చేసిన సివిఆనంద్‌ను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది. అతడికి హోంశాఖ సెక్రెటరీగా బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# కుట్రపూరిత చర్యలతోనే ఎంజిబిఎస్ మునక

(మొదటి పేజీ తరువాయి)

అంగ వస్త్రం కోసం పోతే ఉన్న వస్త్రం పోయింది అన్నట్టు పాలన ఉందన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ లేదు. కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో అన్నలకు దాదాపు రూ.24 వేలు, మహిళలకు నెలకు రూ.2500.. పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు నెలకు రూ.4 వేలు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిం దన్నారు.చాలా మందికి గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇవ్వడం లేదు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. ఉద్యమకారులకు 250 చ.గజాల స్థలం జాడే లేదు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఊసే లేదు. ఇలా తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలకు, ఈ కాంగ్రెస్ పడిన బాకీని తెలుపుతాం. మా మీద కేసులు పెట్టిన భయపడం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# బిసి రిజర్వేషన్లపై జివో..హైకోర్టులో విచారణ

హైదరాబాద్, సెప్టెంబర్ 27:- బీసీ రిజర్వేషన్ జీవో పై దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు శనివారం విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాది మయూర్ రెడ్డి వాదనలు వినిపించారు . అయితే, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున వర్చువల్‌గా అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 286 కింద 50శాతం మించరాదని పిటిషనర్స్ వాదించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు కూడా ఉన్నాయని న్యాయవాది మయూర్ రెడ్డి గుర్తుచేశారు. కాగా, అసెంబ్లీలో బీసీ బిల్ కోసం తీర్మానం చేశామని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు. గవర్నర్ దగ్గర బిల్ పెండింగ్‌లో ఉందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ తీర్మానం ఫైనల్ చేసిందని.. అసెంబ్లీకి ఆ అధికారం ఉందని ఏజీ ఉద్ఘాటించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరపాలని ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి అవసరం లేదని ఏజీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఏజీకి 15 నిమిషాలు సమయం ఇచ్చింది హైకోర్టు. ప్రభుత్వం నిర్ణయం చెప్పాలని ఆదేశించింది. అక్టోబర్ 8వ తేదీ వరకు ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చిన మెరిట్ ప్రకారం కేసు విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

# ఓటు చోరీతోనే ప్రధాని అయిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

ఇదే నిదర్శనమన్నారు. ఓటుచోరీని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు- చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీ-పీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవా(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు- చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు- చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు- చోరీ ఉందని ఆరోపించారు. ఓటు- చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ ఓటు- చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటు-కి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు.

# నేడు గ్రూప్-2 ఫలితాలు విడుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 27:- తెలంగాణ గ్రూప్-2 అభ్యర్థులకు శుభవార్త వచ్చింది.. గ్రూప్-2 ఫలితాలు విడుదలు ముహూర్తం ఖరారైంది. ఆదివారం గ్రూప్-2 ఫలితాలు విడుదల కాబోతున్నాయి. 783 పోస్టుల తుది ఫలితాలను ఆదివారం మధ్యాహ్నం రిలీజ్ చేయాలని టీజీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. దసరా పండుగలోపే తుది ఫలితాలు ప్రకటించి నియామక పత్రాలు అందజేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట

చెన్నై, సెప్టెంబర్ 27:- తమిళనాడులో గోరం జరిగింది. టీవీకే అధినేత విజయ్ ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 36 మంది మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను కరూర్ ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో పలువురు చిన్నారులు ఉన్నట్టు స్థానిక ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అనుకున్న సమయానికి ఆరు గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు విజయ్ చేరుకోవడంతో ఆయనను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడ్డారు. దీంతో ఈ తొక్కిసలాట ఘటన చోటుచేసుకున్నట్టు- తెలుస్తోంది. రాత్రి 7:45 గంటలకు ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ర్యాలీలో 30,000 మందికి పైగా జనం పాల్గొన్నట్టు- చెబుతున్నారు. విజయ్‌ను చూసేందుకు ఒక భవంతి పిట్టగోడపై పలువురు చేరడంతో పిట్టగోడ కుప్పకూలిందని, దీంతో పలువురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారని తెలుస్తోంది. దీంతో కొంత గందరగోళం, తొక్కిసలాట జరిగిందని తెలుస్తోంది. దీంతో విజయ్ తన ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. వేదిక పైనుంచి తమిళగ వెత్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో పాల్గొనేందుకు కరూర్‌కు మధ్యాహ్నం రావాలల్సి ఉంది. ఆలస్యంగా రావడంతో ఉదయం నుంచి వేచిచూస్తున్నజనం ఒక్కసారిగా ఎగబడడంతో తొక్కిసలాట చోటు- చేసుకుంది. కరూర్‌లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు 31 మంది మృతి చెందినట్టు- సమాచారం. మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు- తెలుస్తోంది. వీరిలో పార్టీ కార్యకర్తలతోపాటు ఆరుగురు చిన్నారులు కూడా ఉన్నారు. పదివేల మందితో ర్యాలీకోసం టివికె అనుమతి తీసుకుంది. అయితే కరూర్‌లో విజయ్ నిర్వహించిన ప్రచార సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వారిని నియంత్రించడం కష్టంగా మారింది. దీంతో తొక్కిసలాట పరిస్థితి ఏర్పడింది. అనేక మంది స్పృహతప్పి పడిపోయారు. పరిస్థితి గమనించిన ఆయన.. ప్రసంగాన్ని మధ్యలోనే నిలిపివేశారు. భారీ సమూహంలో అతికష్టం మీద అక్కడికి చేరుకున్న అంబులెన్సుల్లో బాధితులను ఆసుపత్రులకు తరలించారు. జనం భారీగా తరలిరావడంతో అంబులెన్స్‌లు వెళ్లడానికి కూడా దారిలేకుండా పోయింది. ఈ క్రమంలో తోణ సాయం అందక పలువురు మరణించారు. తమిళనాడులో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ స్పందించారు. కరూర్‌లో ప్రచార సభలో దురదృష్టకర సంఘటన తీవ్రంగా కలచివేసింది. బాధిత కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. కష్ట సమయంలో వారికి మనోధైర్యం అందించాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'కరూర్ నుంచి వస్తోన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు అన్ని రకాల సాయం అందించాలని ఆరోగ్యశాఖ మంత్రి, కలెక్టర్‌కు సూచించా. కరూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించా. వైద్యులు, పోలీసులకు సహకరించాలని కరూర్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నానని ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇదిలావుటే పరిస్థితిని సమీక్షించేందుకు నేడు కరూర్‌కు సిఎం స్టాలిన్ రానున్నారు.

# సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగావకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ నగరంలోని మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో 65 ఏటీసీలను వర్చువల్ గా ప్రారంభింప చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా ప్రభుత్వం మార్చింది.. చదవుతో పాటు- విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం నేర్పించాలి అన్నారు. స్టూడెంట్స్‌కు చదువుతో పాటు- నైపుణ్యం కూడా అవసరం.. యువతలో నైపుణ్యాలు పెంపు కోసం టాటా సంస్థతో చర్చలు జరిపామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యల కోసమే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 2,400 కోట్ల ఖర్చు పెట్టి ఏటీసీలను అందుబాటులోకి తెచ్చాం.. సంకల్పం ఉంటే సాధ్యం కానిదంటూ ఏమీ లేదు.. టాటా సహకారంతో ఏటీ-సీలను అభివృద్ధి చేశామన్నారు. సరైన స్కిల్ ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు నాతో చెప్పారు.. త్వరలోనే మరో 53 ఏటీసీలను ఏర్పాటు చేస్తున్నాం.. భవిష్యత్ లో మొత్తం 116 ఏటీసీలనను నెలకొల్పబోతున్నామని చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఇంజనీరింగ్ పట్టా కూడా నాలుక గీసుకోవడానికి పనికి రాదు అని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. సాంకేతకి నైపుణ్యం ఉంటే జపాన్,జర్మనీలు కళ్లకు అద్దుకుని తీసుకుం టున్నారని అన్నారు. అయితే, గత పాలకుల నిర్లక్ష్యంతో పదేళ్లు ఏం జరగలేదు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ నైపుణ్యం ఉంటే సరిపోదన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు.. చైనా, జపాన్ లాంటి దేశాలు మన ముందు మోకరిల్లే పరిస్థితులు వస్తాయి.. చదుదు ఒక్కటే మీ తలరాతను మారుస్తుందని ఆయన తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ కోర్సులతోనే ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు అని సూచించారు. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి రూ. 2 వేల స్టయిఫండ్ ఇస్తామన్నారు. విద్యార్థులే గంజాయి వ్యాపారం చేసే పరిస్థితి వచ్చింది.. వ్యసనాల బారిన పడితే తల్లిదండ్రుల బాధను మీరు అంచనా వేయలేరని ముఖ్యమంత్రి రేవంత్ వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతలో స్కిల్స్ పెంచడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు- వివరించారు. ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు- చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకే అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ , స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయని.. టెక్నికల్ స్కిల్స్ లేకపోతే ఈ రోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో కూడా లేని ఎక్విప్మెంట్ ఏటీసీల్లో ఉందన్నారు. ఒక్కో ఏటీసీలో 170 నుంచి 200 మంది జాయిన్ అవుతారని తెలిపారు. ఏటీసీల్లో -ట్రైనింగ్ తీసుకున్నవారిలో 90 శాతం మందికి మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలంటే యువతకు నిరుద్యోగుల పోరాటం వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కానీ సొంత రాష్ట్రంలో పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నేరవేరలేదన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, టాటా గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు- చేసిన 65 ఏటీ-సీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

(మొదటి పేజీ తరువాయి)

10 అడుగుల ఎత్తులో వరద పారుతున్నది. మూసీ చుట్టుపక్కల కాలనీలు, బస్తీల్లోకి వరద ముంచెత్తింది. భారీ వర్షాలతో హైదరాబాద్ నగరాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ ఏకంగా 13 ఫీట్ల ఎత్తుతో పొంగిపొర్లుతోంది. గడిచిన 30 ఏళ్లలో మూసీకి ఈ స్థాయిలో వరద రావడం ఇదే తొలిసారి అని అధికారులు తెలిపారు. మూసీ వరద తాకిడికి పలు ప్రాంతాల్లో గుడులు కూడా మునిగిపోయాయి. పురానాపూల్ దగ్గర ఓ శివాలయంలో పూజారి కుటుంబం చిక్కుకుంది. వాళ్లు తమను ఆదుకోవాలని ఆర్తనాదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది వారికి అల్పాహారం అందించారు. వారిని బయటికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఎంజీబీఎస్ బస్టాండ్‌కు వెళ్లే రెండు వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దాంతో ఆ బస్టాండును అధికారులు తాత్కాలికంగా మూసేశారు. మరోవైపు చాదర్‌ఘాట్ వద్ద చిన్నవంతెనపై వరద ప్రమాదకరంగా ప్రవహిస్తుండటంతో ఆ వంతెనపై నుంచి రాకపోకలను నిలిపేశారు. దాంతో పెద్ద వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు మూసారాంబాగ్ వద్ద మూసీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. దాంతో అంబర్‌పేట్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారిని అధికారులు మూసేశారు. మూసారాంబాగ్ ఌాత వంతెనపై 10 అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. నిర్మాణంలో ఉన్న వంతెనను కూడా తాకుతూ వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో వరద నీటిలో కొత్త వంతెన నిర్మాణ సామాగ్రి కొట్టు- కుపోయింది. మూసీ నది ఉప్పొంగి ప్రవహించడంతో దీంతో హైదరాబాద్ నగరంలోని మూసీ పరివాహక ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రెవెన్యూ, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించారు .ఎంజీబీఎస్‌కు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడి అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జంట జలశయాలు హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. నగరంలోని మహాత్మాగాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించి హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# తెలంగాణ పెట్టుబడులకు గమ్యస్థానం

హైదరాబాద్, సెప్టెంబర్ 27:- తెలం గాణలో నూతన టూరిజం పాలసీ తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో రక్షణ, శాంతిభద్రతల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. శాంతిభద్రతల విషయంలో దేశంలోనే హైదరాబాద్‌కు మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో హైదరాబాద్ పోటీ- పడుతోంది. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టండి.. మీకు అండగా ఉండటంతో పాటు-, లాభాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని సీఎం అన్నారు.హైదరాబాద్ శిల్పారామంలో ఏర్పాటు చేసిన వరల్డ్ టూరిజం డే మొదటి కాంక్లేవ్‌లో సీఎం పాల్గొని ప్రసంగించారు. 'గోల్కొండ, రామోజీ ఫిల్మ్‌సిటీ- వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. ఎకో, మెడికల్, హెల్త్ - టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించాం. హైదరాబాద్ ఓల్డ్ సిటీ- కాదు.. ఒరిజినల్ సిటీ-. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ.. హైదరాబాద్‌లో ప్రపంచ సుందరీమణుల పోటీలు నిర్వహించి.. ఇది అత్యంత సురక్షితమైన నగరమని నిరూపించామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఎలాంటి ఢోకా లేదన్నారు. పెట్టుబడులకు హైదరాబాద్ అత్యంత అనుకూలమైన నగరం అని అన్నారు. పౌరులకు అత్యుత్తమ భద్రత కల్పిస్తున్నామని సిఎం రేవంత్ చెప్పారు. పదేండ్లు టూరిజానికి పాలసీ లేదన్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ వచ్చాక సమగ్ర పాలసీ తెచ్చామన్నారు. ఏ రాష్ట్రానికి లేని టూరిజం స్పాట్లు- తెలంగాణకు ఉన్నాయన్నారు. ఎకో,హెల్త్, మెడికల్ టూరిజాన్ని ప్రోత్సహించాని నిర్ణయించామని తెలిపారు. తెలంగాణలో పెట్టు-బడులు పెడితే.. భద్రత కల్పించే బాధ్యత తమదేనన్నారు. టెంపుల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మెచ్చా





**చర్చ, దమ్మపేట:** స్థానిక పాల్వంచ రోడ్‌లో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు కాంప్లెక్స్ వద్ద శివ శక్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మెచ్చాను కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగ కార్యదర్శి యార్లగడ్డ శ్రీను ఇటీవలే ఆస్పత్రిలో వైద్యం చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దారా యుగంధర్, రావుల శ్రీను, అబ్దుల్ జిన్నా, గాజుబోయిన ఏసు, పాకనాటి శ్రీను, తాళ్ళ వెంకటేశ్వరరావు, శేషాద్రి, రూపా రాంబాబు, చక్రాల పోలరాజు, తదితరులు ఉన్నారు.

## అమరజీవి అయోధ్య పేరు, ఫోటో వాడితే కఠిన చర్యలు

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి**



**చర్చ, మణుగూరు:** కొందరు ఉద్దేశ పూర్వకంగా అమరజీవి, సీపీఐ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య పేరు చెడగొట్టాలని, స్వార్థానికి పేరు వాడు కోవాలని చూస్తున్నారని, అలా చేస్తే సీపీఐ పార్టీ చూస్తూ ఊరుకోదని, అలాంటి అలోచన లు మానుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి అన్నారు. శనివారం మణుగూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జడ్పీ వైస్ చైర్మన్‌గా ఎదిగి, పేద ప్రజల కోసం కార్మికులు, కర్షకులు, పేద, బడుగు బలహీన వర్గాల కోసం సుమారు 40 సంవత్సరాలుగా, నిరంతరం పోరాటం కొనసాగించిన వ్యక్తి అయోధ్య అని గుర్తుచేశారు. అయోధ్య ఆకస్మాత్తుగా ప్రమాదంలో మరణించటంతో కొందరు ఆయన స్థూపం, విగ్రహం ఏర్పాటుకు హడావుడి చేస్తున్నారని, ఇది వారికి అనవసరమైన విషయమన్నారు. జిల్లా, డివిజన్, మండల, పట్టణ పార్టీ ఈ విషయంపై సమాలోచన చేస్తుందని, దీనికోసం ఎవరూ పరితపించాల్సిన పని లేదని, ఇది పార్టీ అంతర్గత విషయమని చెప్పారు. ఎవరు పడితే వారు అయోధ్య పేరును, ఫోటోను వాడి తమ స్వార్థానికి ఉపయోగించుకోవాలని చూస్తే పార్టీ పరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, డి.సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్, సొందే కుటుంబరావు, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్ , పాయం శీను తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం**



**చర్చ, మణుగూరు:** యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) నూతన భవనం, ఎక్విప్‌మెంట్స్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గంలో ప్రభుత్వ ఐటీఐకి అనుబంధంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను మంజూరు చేసి పనులు పూర్తి చేయడంపట్ల ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో కలిసి తొలి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను రాష్ట్రంలో నెలకొల్పినట్లు చెప్పారు. ఈ సెంటర్‌లో ప్రవేశాలు పొంది కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు. కేవలం పదో తరగతి విద్యార్హత ఉంటే చాలని, నిష్ణాతులతో బోధన చేసేలా టాటా టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. సెంటర్‌లో చేరిన విద్యార్థులకు ఆ సంస్థ సిబ్బందే శిక్షణ ఇస్తారని, ఇప్పటికే ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు, ల్యాబ్‌లను నెలకొల్పినట్లు వివరించారు. సంవత్సరం లేదా రెండు సంవత్సరాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చేందుకు ఇప్పటికే 19 ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపించాయని అధికారులు వెల్లడించారు. 172 మంది విద్యార్థి విద్యార్థులు మంచిగా చదువుకుని అర్థం చేసుకొని ఉన్నతమైన పదవుల్లో కొలువులు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ. రాజు, డీటీ రామారావు, లేబర్ ఆఫీసర్ రాజు, టీజీఐఐసీ ఏఈ శివకుమార్, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, మండల అధ్యక్షులు వీరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఘాట్లలో సౌకర్యాలు కల్పించండి

**- బస్తి, గ్రామ కూడళ్ళల్లో విద్యుత్, పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి**

**- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువులు, నదులు, కాల్వలకు సంబందించిన బతుకమ్మ ఘాట్లలో మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సకల సౌకర్యాలు కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శనివారం అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్పొరేషన్, గ్రామపంచాయతి, పోలిసు, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖల అధికారులతో అయన ఫోన్లో తగుసూచనలు, సలహాహాలు అందించారు. ఘాట్లలో ప్రమా దాలు చోటుచేసుకోకుండా అత్యవసర నిర్మాణాలు చేపట్టాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని ఆదేశించారు. పోలిసు శాఖ పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని. బతుకమ్మ పండుగను మహిళలు సంతోషంగా జరుపుకునేలా అధికారులు సమన్వ యంతో పనిచేసి తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. బతుకమ్మ ఆటలు ఆడే గ్రామ, బస్తి సెంటర్లలో, దుర్గామాత మంటపాలు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్, పారిశుద్ధ్యం పనులు ముమ్మర ంగా చేపట్టాలన్నారు. మహిళల నుంచి ఎలాంటి ఫిర్యాదులొచ్చినా చర్యలకు సిఫారసు చేస్తానని హెచ్చరించారు. జిల్లాకేంద్రంలోని ముర్రేడు వాగు ప్రధాన బతుకమ్మ ఘాట్ అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు చేయించి శంకుస్థాపన చేయడం జరిగిందని, త్వరలో పనులు పూర్తవుతాయని కూనంనేని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు అయన బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపార

## ఇందిరమ్మ రాజ్యం అంటే గుడిసెల్లో లేని పేదలు

**- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**చర్చ.. నల్గొండ జిల్లా ప్రతినిధి**

పేదవారెవరు గుడిసెల్లో నివసించరాదన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని అశోక ఫంక్షన్ హాల్ లో నల్గొండ మండలం, అన్నారెడ్డి గూడెంకు చెందిన 75 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారు. గ్రామంలో ఇంకా మిగిలిపోయిన పేదవారికి కూడా ఇండ్లను ఇస్తామని మంత్రి తెలిపారు. అన్నారెడ్డి గూడెంకు 17 ఇందిరమ్మ ఇండ్లను సైతం మంజూరు చేశామని ,సొంత జాగా ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో మండలంలో రెండు, మూడు గ్రామాలలో కూడా ఇండ్లు కట్టి ఇవ్వలేదని అన్నారు.తమ ప్రభుత్వం ప్రతి నియోజక వర్గంలో 3500 ఇండ్ల చొప్పున మూడేళ్లలో ఇండ్లు లేని పేద వారందరికీ ఇండ్లు కట్టిస్తామన్నారు. పేదవారు ఎవరు గుడిసెల్లో నివసించరాదన్నది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అని తెలిపారు.పస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఆ ఇండ్లకు విద్యుత్తు, కలర్లు వేసుకోవాలని, దసరా లోపు గృహప్రవేశాలు చేయాలని, ఇందుకుగాను ప్రతి ఇంటికి తన వంతుగా 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తానని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు లేనివారికి రేషన్ కార్డులు ఇచ్చిందని, పదేళ్లలో గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక ప్రతిష్టాత్మక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. తాను ఎస్ఎల్బీసీ నిర్మాణానికి 2000 కోట్ల రూపాయలను తీసుకు రాగా, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల అది పూర్తి కాలేదని తెలిపారు. ఏ ఎం ఆర్ పి కాలువల లైనింగ్ చేయించడం జరుగుతున్నదని,, నల్గొండ మండలంలో వందకోట్ల రూపాయలతో డబుల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టామని వెల్లడించారు. రెవిన్యూ అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు లక్షల నాలుగువేల రూపాయల వ్యయంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పారదర్శకంగా కేటాయించినట్లు తెలిపారు. ఒక్కో ఇంటిపై 5, లక్షల 4000 రూపాయలతో పాటు అదనంగా లక్ష 25 వేల రూపాయలు ఖర్చు చేసి లబ్ధిదారులకు ఇండ్లను అప్పగించనున్నట్లు చెప్పారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్ మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్ ,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ ఈ ఈ తదితరులు హాజరయ్యార

## హైకోర్టు స్టే కాపీని డీసీఓ కు అందించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**చర్చ, సత్తుపల్లి:** జిల్లాలో ప్రాథమిక సహకార సంఘాల సొసైటీల పాలకవర్గాల గడువు పొడిగింపు విషయమై హైకోర్టు ఇచ్చిన స్టే కాపీని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శనివారం ఖమ్మం బీసీఓ కార్యాలయంలో డీసీఓకు అందించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సొసైటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు వాటిని పొడిగిస్తూ జీవో జారీ చేసిందని అన్నారు. ఆ జీవో ప్రకారం ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని సొసైటీల పదవీ కాలాన్ని పొడిగించాల్సి ఉన్నప్పటికీ పాలేరు, సత్తుపల్లి నియోజకవర్గాలలో కాంగ్రెస్ నాయకులు దురుద్దేశపూర్వకంగానే కొన్ని సొసైటీల పదవీ కాలాన్ని పొడిగించలేదని ఆరోపించారు. ఖమ్మం, వైరా, మధిరనియోజకవర్గాలలో ఏ విధంగానైతే సొసైటీల పదవీ కాలాన్ని పొడిగించారో... సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గంలో ఉన్న సొసైటీల పాలకవర్గాలను కూడా అదేవిధంగా పొడిగించాలని బిఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్‌లు హైకోర్టుని ఆశ్రయించగా హైకోర్టు స్టే విధించిందన్నారు. సండ్ర వెంట బెల్లం వేణు, రెడ్డెం వీరమోహన్ రెడ్డి, బోగోలు , నర్మనేని అంజయ్య, అప్పారావు, బడేటి శ్రీనివాస్ రావు, సైదిరెడ్డి తదితరులున్నారు.

## నాగోల్, ఆనంద్ నగర్ లో జరిగిన "స్వచ్ఛత హి సేవ 2025" కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి







**చర్చ .హైదరాబాద్ ప్రతినిధి**

ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు మాట్లాడిన ముఖ్య అంశాలు ప్రధాని మోదీ 75 వ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా జన్మదిన ఉత్సవాలను నిర్వహించుకుంటున్నాం

నీతి నిజాయితీతో సమర్థవంతంగా అద్భుతమైన పరిపాలన అందిస్తున్న మోడీ గారి నాయకత్వంలో గుజరాత్ అభివృద్ధి చెందింది నేడు అదే విదంగా ప్రధాని మోదీ ఆధ్వర్యంలో గత 11 ఏళ్లుగా భారతదేశం అభివృద్ధి చెందుతుంది ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నీతివంతమైన పరిపాలన అందుస్తున్నారు మోదీ జీరో టాలరెన్స్ పాలసీతో టెర్రరిజాన్ని సములంగా అణచివేశారు దేశంలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేస్తున్నారు జాతీయ రహదారులు, రైల్వేలు, పోర్టులు, ఏర్పోర్టులు, విద్యాసంస్థలు, యూనివర్సిటీస్, ఇలా అన్ని రంగాల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చారుదేశం గత 11ఏళ్లల్లో సమూలమైనటువంటి మార్పు సమగ్రమైనటువంటి అభివృద్ధిని సాధించింది నేడు ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలు సైతం ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి అత్యధిక జనాభా కలిగిన మన భారత దేశం కరోనా లాంటి విపత్కరమైన పరిస్థితిని ఎదుర్కొన్నప్పటికీ ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సమర్ధవంతంగా భారత్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందంటే దానికి కారణం మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు చేస్తున్న సంస్కరణలు కారణం మన చుట్టూ ఉన్నటువంటి శ్రీలంక బంగ్లాదేశ్ పాకిస్తాన్ లాంటి దేశాలు ఎలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయో మనం చూస్తున్నాం కానీ అత్యధిక జనాభా కలిగిన దేశం భారత దేశంలో అనేక మతాలు అనేక కులాలు అనేక వర్గాలు ఉన్నప్పటికీ వారందరినీ సంఘటితం చేసి దేశాన్ని అభివృద్ధి పదం వైపు తీసుకెళ్తున్నారు మోడీనేడు ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు దేశాన్ని నిలబెట్టారు 2047 వరకు వికసిద్భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ ముందుకెళ్తున్నారు

సీఎంగా, పిఎంగా, ఇప్పటివరకు 24 ఏళ్లకు పైగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా ఆయన పనిచేస్తున్న వ్యక్తి మన మోదీ గారు చయ్ అమ్మే కుటుంబంలో పుట్టిన మోదీ... సీఎంగా, పిఎంగా పనిచేసినప్పటికీ ఈరోజు వరకు మోదీగారికి ఆస్తిపాస్తులు లేవు కుటుంబం లేదు దేశమే తన కుటుంబంగా భావించి ముందుకెళ్తున్నారబురదలో పెరిగిన కమలం లాగా ఒక పవిత్రమైన పరిశుద్ధమైన ఆలోచనతో దేశమే కుటుంబం అనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారు 75 వ జన్మదిన ఉత్సవాల్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా అనేక కార్యక్రమాన్ని జరుపుకుంటున్నాం అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం మోడీ గరి జీవితం వారి అంకితభావం వారి సేవా దృక్పథం ఈ దేశ ప్రజలకు ఆదర్శంవిశాలదృక్పథంతో దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారు ప్రపంచ దేశాల్లో భారతదేశం యొక్క గౌరవాన్ని ప్రతిష్టను పెంచే దిశగా పని చేస్తున్నారు

శాంతి ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆలోచనతో పేదలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నారు ప్రపంచ దేశాలతో పోటుపడే విదంగా అన్ని రంగాల్లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారు అభివృద్ధి చేస్తున్నారుజియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా జిఎస్ఐ ఆధ్వర్యంలో నేడు దేశంలో అద్భుతమైన పరిశోధన జరుగుతుంది జిఎస్ ఐ 175 సంవత్సరాలుగా భారతదేశంలో అనేక రకాల పరిశోధనలు నిర్వహిస్తుంది దేశంలోని అనేక ప్రాంతాల్లో సహజ వనరులను వెలికి తీసి పరిశోధించి ఈ దేశానికి అందిస్తుంది అనేక వస్తువులు తయారు చేయడానికి కావలసినటువంటి ఖనిజ వనరుల్ని సహజ సంపదను వేలికితీస్తుంది పరిశోధిస్తుంది

# సాయిస్ఫూర్తికళాశాలలో వైభవంగాబతుకమ్మ పండుగ సంబరాలు!





**చర్చ: సత్తుపల్లి/ సెప్టెంబర్27:** మండల పరిధిలోని స్వయంప్రతిపత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్, డిప్లొమా, యంబిఎ విద్యార్థినీ,విద్యార్థులు మరియు మహిళాసాధికారతసంస్థ సంయుక్తాధ్వర్యంలో బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకున్నారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో ఒక్కొక్క పువ్వేసి చందమామ ఒక్క జాము అయ్యే చందమామ వంటి పాటలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ వస్త్రధారణతో బతుకమ్మలకు నైవేద్యం సమర్పించారు. సంప్రదాయ అలంకరణలతో బతుకమ్మలతో కళాశాల నిండిపోయింది. ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టేలా బతుకమ్మ పండుగను కళాశాల విద్యార్థినీ విద్యార్థులు మహిళా ఉద్యోగినీలు జరుపుకోవడం ఒక మంచి సంప్రదాయంగా కొనసాగుతుందని చెప్పారు. ఈసందర్భముగా జరిగిన కార్యక్రమం లోకళాశాల సెక్రటరీఎండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న బతుకమ్మ పండుగకు ఓ విశిష్టత ఉందని, దేశంలో ఒక్క తెలంగాణలో తప్ప ఎక్కడా ఇలాంటి పండుగ లేదు అని. బతుకమ్మ పండుగలో పాటలదే ప్రాధాన్యత అని. పూర్తిగా ప్రకృతి, ఆత్మీయతలు, జీవనశైలిని తెలియజెప్పేలా బతుకమ్మ పాటలుంటాయి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా సాంస్కృతిక అస్తిత్వం నిలుపుకునే ప్రక్రియలో బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత పెరిగింది అని. బతుకమ్మ పండుగ అంటేనే ముందుగా తంగేడు పువ్వులు, బంతి పువ్వులు, చామంతి పువ్వులు,నందివర్ధనం పువ్వులు,గుమ్మడి పువ్వులు, బీర పువ్వులు, కట్ల పువ్వులు,కలువ పువ్వులు గన్నేరు పువ్వులు తదితర పువ్వులను సేకరించి రాగి లేదా ఎదైనా పళ్లెంలో పేర్చి అలంకరిస్తారని. సకలసౌభాగ్యాలు సమకూర్చాలని భక్తి శ్రద్ధలతో పేర్చిన బతుకమ్మను పాటల రూపంలో వేడుకుంటారు అని బతుకమ్మ పండుగకు ఉన్న విశిష్టతను వివరిస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో 9 రోజుల పాటు మహిళలు అందరూ కలసి జరుపుకొనే పండుగ బతుకమ్మ మాత్రమే మరియు బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా సంప్రదాయాలకు, భక్తి భావానికి ప్రతీకగా చెప్పుకో వచ్చునని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరు శేషారత్నకుమారి మహిళా సాధికారత సంస్థ చైర్ పర్సన్ రాచమళ్ళ శ్రీదేవి కన్వీనర్ లీలావతి ట్రస్టీ జె.కిరణ్ రంజిని లీగల్ అడ్వైజరీ జె.రాజకళ మెంబర్ యన్.సుధారాణి మెంబర్ యం.ప్రతిమ మెంబర్ జి.రాణి మెంబర్ యం.యన్ వి సత్యవేణి మెంబర్, టి.నాగలక్ష్మి మెంబర్ లు వున్నారు. ఈసందర్భముగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి , అన్ని విభాగాధిపతులు,కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్, ఈ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాలి : లయన్స్ క్లబ్.




**చర్చ :- అశ్వారావుపేట** అశ్వారావుపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 1 రక్తదాన దినోత్సవ సందర్భంగా అశ్వరావుపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమాన్ని లైన్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసినారు అశ్వరావుపేట లైన్స్ క్లబ్ కి 40 సంవత్సరాల చరిత్ర కలదు లైన్స్ క్లబ్ ద్వారాగా అనేక సేవా కార్యక్రమాలు మరియు డయాబెటిస్ ఉచిత కంటి ఆపరేషన్లు మరియు గోశాలలు బస్టాండ్లు కరోనా టైం లో మరెన్నో కార్యక్రమాలు చేశారు ఇందులో భాగంగా అక్టోబర్ ఒకటో తారీఖున మెగా రక్తదాన శిబిరం కండక్ట్ చేసి రక్తదానం మరొకరికి ప్రాణాధారం కావాలనే యోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుటకు లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు సెక్రెటరీ బలమూరి సూర్యారావు గారు ట్రెజరర్ జూపల్లి రామారావు గారు మరియు సీనియర్ లైన్ కోటగిరి మోహన్ రావు గారు ఈ కార్యక్రమంలో పాల్గొని అక్టోబర్ 1 రక్తదాన కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరినారు అదే రోజు అశ్వారావుపేట చీమకుర్తి శ్రీరంగం గారి రోడ్డులో లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ పార్క్ కూడా క్లబ్ ఏర్పాటు చేసింది దీనికి గాను లోపల పిల్లలు ఆడుకోవడానికి పెట్టినటువంటి పరికరాలు సుమారు విలువ 1,50,000 విలువగల ఆట వస్తువులు పెట్టినారు ఆ పార్కు కూడా అదే రోజు గౌరవ అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ గారి చేతుల మీదుగా ఓపెన్ చేయటం జరుగుతుందని చెప్పినారు లైన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలకు అశ్వరావుపేట ప్రజల యొక్క మద్దతు కావాలని లయన్స్ క్లబ్ అశ్వరావుపేట వారు కోరినారు

# ఇందిరమ్మ ఇళ్ళతో పేదల కళ్ళలో ఆనందం

**- ఇందిరమ్మ ఇంటి నిర్మాణ శంకుస్థాపన చేసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**





**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం** అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు తెలిపారు. సింగభూపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు మంచినీళ్ల జెన్ని ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయి అన్నారు. కావాలనే కొందరు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాద్ధాంతాలు చేస్తున్నారని అలాంటి వారు తమ పద్ధతి మార్చుకోవాలన్నారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకొని నాశనం చేసిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ హయంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిని చూడాలన్నారు. ఎంపి రామసహాయం, ఎంపి రేణుక చౌదరి కూడ నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక నిధులు మంజూరు చేయించిన విషయాన్ని పునరుద్ఘాటించారు. గత పది ఏళ్లలో అర్హులకు రేషన్ కార్డు అందించిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, సింగభూపాలం నాయకులు బైరు సాంబయ్య, పొదిల శ్రీను, చెవుల శ్రీను, కిన్నెర వెంకన్న, బూర్గు ప్రసాద్ పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి!



**చర్చ: సత్తుపల్లి/ సెప్టెంబర్27:** సత్తుపల్లి వేంసూరు మరియు పెనుబల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు మొత్తం 119 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో కలిసి అందించారు ఎమ్మెల్యే మట్టా రాగమయి. సత్తుపల్లి మున్సిపాలిటీ,పట్టణానికి చెందిన 19 మంది లబ్ధిదారులకు 5,16,500 విలువ గల చెక్కులు,సత్తుపల్లి మండలానికి చెందిన మొత్తం 28 మంది లబ్ధిదారులకు 9,28,500 రూపాయలు విలువ గలచెక్కులు,వేంసూరు మండలం లోని మొత్తం 23మందిలబ్ధిదారులకు 6,61,500 రూపాయలు విలువ గల చెక్కులు,పెనుబల్లి మండలం లోని మొత్తం 49 మంది లబ్ధిదారులకు 15,26,000 రూపాయలు విలువ గల చెక్కులు అందించారు డాక్టర్ మట్టా దంపతులు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర రావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు,ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**చర్చ ..నల్గొండ జిల్లా ప్రతినిధి**

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ పౌరుషానికి మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన నల్గొండ జిల్లా నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేయడం జిల్లా అదృష్టం అని అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ సాధన కోసం ముందుండి పోరాడారని, సమైక్రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరిగితే సహించలేక తృణప్రాయంగా తన మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకొని తాను సైతం తెలంగాణ కోసం మంత్రి పదవిని రాజీనామా చేశానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ పేరున వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరు పెట్టడం జరిగిందని, నల్గొండ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుపై ఆడిటోరియాన్ని కట్టిస్తామని తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి రోజున సుమారు 2400 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటిసిలు ప్రారంభించుకోవడం సంతోషమని తెలిపారు. చదువుకున్న నిరుద్యోగులుప్రభుత్వంతో పాటు, ప్రైవేట్ లో ఉద్యోగాలు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. తెలంగాణ చరిత్ర ఉన్నంతవరకు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనాభా ప్రతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించడమే కాకుండా ప్రత్యేకంగా జీవో తీసుకు వచ్చిందని, ఈ విషయంపై పలుసార్లు క్యాబినెట్ సమావేశంలో ఆలోచించి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయడం వల్ల కేంద్రం నుండి వచ్చే ఆరువేల కోట్ల రూపాయలు రాష్ట్రం నష్టపోయిందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి ,బీసీ సంక్షేమ శాఖ అధికారి ,పి డి హౌసింగ్ రాజ్ కుమార్,బి సి

# ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఇందిరమ్మ ఇళ్ల పంపిణ




**చర్చ :- దమ్మపేట** దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 39 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. శనివారం ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను అధికారలు,ప్రజా ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ కల సాకారం చేయడానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహ వసతి కల్పించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యర్రా వసంతరావు, కసాని నాగ ప్రసాద్, కాసాని మంగేశ్వరరావు, మడివి నాగబాబు, మడకం రాజేష్, కామేశ్వరరావు, శాంతి కుమార్, సెక్రటరీ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ(ఎం) సిద్ధం

**సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం**



**చర్చ, వైరా(సెప్టెంబర్27):-**
నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న కమ్యూనిస్టులను స్థానిక ఎన్నికల్లో ప్రజలు గెలిపించాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఐ(ఎం) పార్టీ సిద్ధంగా ఉందని పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. శనివారం సిపిఐ(ఎం) వైరా మండల కమిటీ సమావేశం స్థానిక బోడెపూడి భవనంలో డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించక పోవడం వలన స్థానిక సంస్థలకు పాలక మండలి లేక అధికారుల పరిపాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా తయారు అయ్యాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపించారని విమర్శించారు. అన్ని గ్రామాల్లో, మండలాల్లో సిపిఎం ఆధ్వర్యంలో సమస్యలపై సర్వేలు నిర్వహించి గ్రామ పంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాలు వద్ద సమస్యలు పరిష్కరించాలని ప్రజల పక్షాన పోరాడిందని, భవిష్యత్తులో కూడా పోరాడుతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యలపై, స్థానిక సమస్యలపై పోరాడుతున్న సిపిఎంను ప్రజలు బలపర్చాలని, ఎన్నికల్లో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వాలను ప్రశ్నించి పోరాడి నిధులు సాధించాలంటే సిపిఎం గెలవడమే మార్గమని ఆయన గుర్తు చేశారు. స్థానిక ఎన్నికలకు సిపిఎం శ్రేణులు సిద్ధం కావాలని, ప్రజల మద్దతును కూడగట్టాలని కోరారు. సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తూము సుధాకర్, మండల నాయకులు బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, మేడా శారాబంది, షేక్ మజీద్, శీలం వెంకటరెడ్డి, కారుమంచి జయరావు తదితరులు పాల్గొన్నారు.

# తిమింగలాలు తిరిగే తీరంలో

బెగ్గర్స్ కాలనీలో ఆకలి నిద్ర లేసింది. శారీరక-మానసిక అవిటి దేహాలను ఈడ్చుకుంటూ బిచ్చమెత్తుకోటానికి ఎళ్తుంరు ఆడున్న బిచ్చగాళ్లు. ఇరువై ఏండ్ల చంద్రి గుడా ఒడి ఉయ్యాలలో తన ఆర్నెల్ల బిడ్డను వడుకోవెట్టుకొని భిక్షాటనకు బయల్దేరింది. ఎన్కంగ తోకాడిస్తు పులిరాజు. నాలుగు గుడిసెలు దాటంగనే ఊతకర్రతో కుంటుకుంటు మెల్లకన్ను గుర్విగాడు ఎదురైండు. వానికి ముప్పయ్యేండ్లు ఉంటయిగని లగ్గం కాలే. పెనిమిటి సచ్చివొయి ఒంటరిగ ఉంటున్న చంద్రి మీన మనసువడ్డడు.చంద్రికాడికొచ్చి.. "చంద్రీ! నేను చెప్పింది ఆలోచించినవా? నువ్వంటే నాకు శానా ఇష్టవే! మనం లగ్గం చేస్కుందం! నిన్ను, నీ బిడ్డను మంచిగ సూస్కుంటనే!" అన్నడు.మునుపు గుడా రెండుమూడు సార్ల ఇట్టనే అన్నడు."నాతోని కాదులే గని ఇంకెవల్లనన్న సూస్కో!" అంది చంద్రి."అట్టనమాకే చంద్రి! నిన్ను కూకోవెట్టి సాత్తనే! అమ్మతోడు నన్ను నమ్ము!" అంటు చంద్రి చేయి వట్టుకొని.. తన నెత్తిన వెట్టుకొని ఒట్టేసుకోవోయిండు. గంతే%ౌ%ఏక్దమ్మున పులిరాజు 'భౌ భౌ!' అంటూ రెండు కాళ్లెత్తి గుర్విగాని మీదికి పులిలా దుంకవోయింది. తప్పించుకోవోయిన గుర్విగాడు కింద వడ్డడు."రేయ్ రాజూ ఆగు!" అంది చంద్రి.గుర్విగాడు మెల్లిగా లేసి ముఖం మాడ్చుకొని ఎల్లివోయిండు.

గస వెడ్తున్న పులిరాజు తల నిమిరి 'పోదం పా!' అన్చెప్పి.. ఆటో అడ్డా కాడికొచ్చింది చంద్రి.బిడ్డను జాగ్రత్తగా వట్టుకొని అక్కడ రెడీగ ఉన్న షేరింగ్ ఆటో ఎక్కి కూకుంది. పులిరాజు గుడా ఆటోలకు దుంకి చంద్రి కాల్ల కాడ కూకుంది. గుర్విగాడు గూడ అప్పుడే వచ్చి డ్రైవర్ పక్కన కూకుండు. ఆటో నిండంగనే డ్రైవర్ ఆటోను ముందుకు వోనిచ్చిండు.ఆటో కుదుపులకు, రోడ్డుపై హారన్ల మోతలకు ఏడ్పుందుకున్న బిడ్డకు చనుబాలు అందించింది. బిడ్డకు పాలువడ్తున్న చంద్రికి సచ్చివోయిన అమ్మ యాదికొచ్చింది. బిచ్చమెత్తుకోను వోయేటప్పుడు అమ్మ గుడా తనకు ఇట్టనే పాలు పట్టి ఉంటది అనుకుంది. అమ్మ ఇప్పుడు బతికి లేదు. తమని ఇడ్సివెట్టి ఎటో ఎల్లివొయిన అయ్య యాదికచ్చి చంద్రి కళ్లల్ల నీళ్లు తిరిగినయి. చంద్రి ఆలోచనలు ఎనకటి రోజులల్లకు వొయినయి.గప్పుడు చంద్రికి పదేల్లుంటయి. బెగ్గర్స్ కాలనీ పక్కనున్న వీధి బళ్లే నాలుగో క్లాసు సద్వుకుంటంది. అమ్మ, అయ్య గిదే యాలకు బడికాడ తనొదిలి అడుక్కోటానికి వోయేటోల్లు. అయ్యకు ఓ కాలు ఓ చేయి లేదు. అమ్మ బాగనే ఉంది గని కాళ్లకు దెబ్బలు తగిలినట్టు కట్లు కట్టుకొని అడుక్కోనేది. అమ్మకు చీప్ లిక్కరు, కల్లు, గంజాయి తాగుడు అలవాటు. పరాయి మొగోల్లతో కల్సి తాగి ఏ అద్దరాత్రో వచ్చేది. అయ్య జేబిల డబ్బుల్ని దొబ్బుక వొయి గుడా తాగేది. అయ్య ఎంతో నచ్చచెప్పి సూసిండు. అమ్మ మారకపోంగా.. ఫుల్లుగ తాగొచ్చి అయ్యనే కొట్టేది. కాలు, చేయి లేని అయ్య ఏం చేయలేక దెబ్బలు తిని ఊకునేటోడు. అమ్మ ప్రతిరోజూ తాగొచ్చి చేసే రచ్చను తట్టుకోలేక.. అయ్య ఇల్లిడ్సివెట్టి ఎటో ఎల్లివోయిండు. మల్ల తిరిగి రాలే. జీవుల గోస పట్టని కాలం పగలు రాత్రులను ఎనక్కి నెట్టుకుంట నడుస్తనే ఉంది.అందరు ఆడివిల్లల తీర్గనే చంద్రి గూడ ఎదిగింది. వయసుకొచ్చింది. కాలనీకి కొత్తగా వచ్చి ఆటో నడ్పుకుంటున్న లచ్చుంగాడు.. చంద్రిని రోజు సూస్తుండేటోడు. ఒక రోజు వాళ్లమ్మను కలిసి.."అక్కా! చంద్రి అంటే నాకు బవు ఇష్టం! నాకు నా అనే వోల్లు ఎవ్వరు లేరు! నూ ఒప్పుకొంటే చంద్రిని లగ్గం జేస్కుంట!" అని అడిగిండు. నడిపేది కిరాయి ఆటోనే అయినా బాగనే సంపాయిస్తడు. అడిగిన వారం రోజుల్లోనే.. చంద్రిని లచ్చుంగానికిచ్చి లగ్గం జేశింది అమ్మ. ముగ్గురూ ఒక్కతానే ఉంటున్నరు. కాపురం మంచిగనే నడుస్తోంది.తెల్లార్తుంది చీకటి వడ్తోంది. అమాస పున్నాలు వొస్తున్నయి వోతున్నయి. కాలం గిర్రున తిరుగుతనే ఉంది.అమ్మ తాగుడు మానలేదు. పిచ్చిదాన్లెక్క తయారైంది. అప్పుడప్పుడు లచ్చుంగాడే కంపొండు కల్లు తెచ్చిచ్చేటోడు. తాగి బువ్వ గూడ తినకుండ వడుకునేది. ఆరోగ్యం మొత్తం ఖరాబ్జేస్కుంది. మూలిగే నక్క మీన తాటిపండు వడ్డట్టు.. ఒకనాడు జొరమొచ్చి మంచాన వడింది. ఇంగ లేవనేలే. అట్టనే సచ్చివోయింది.లచ్చుంగాడు సుత పాణం బాగుంటలేదని ఆటో నడ్పవోతలేడు. లోజొరంతో ఉంటుండు. రోజురోజుకూ చిక్కి వోతుండు. ఇటు చంద్రికేమో మూడో నెల. అమ్మ లేదు. కట్టుకున్నోడు మంచాన వడ్డడు. బువ్వకే కష్టమై.. మూన్నెల్ల కడ్పుతోని బిచ్చమెత్తుకోను బోవాల్సొచ్చింది. గప్పుడే ఓనాడు బిచ్చమడుక్కొని తిరిగొస్తుంటే.. ఓ కుక్కపిల్ల ఎంటవడి ఇంటికొచ్చింది. తెల్లగ ముద్దుగున్న గా కుక్కను దగ్గరికి దీశింది చంద్రి. తాము తిన్నదాంట్లో దానికీ కొంచెమంత వెట్టేది. దాంతోని ఆ కుక్క చంద్రిని ఇడ్సివెట్టి ఉండేది కాదు. లచ్చుంగాడు మంచాన పడినాక.. తనకు ఆ కుక్క పిల్లే తోడైంది. దానికి 'పులిరాజు' అని పేరెట్టుకుంది. బిడ్డలెక్క సాకింది. తనకు కాన్పయి ఆడ బిడ్డ పుట్టింది. బిడ్డ పుట్టిన నాలుగు నెల్లకే అర్థం గాని రోగంతో లచ్చుంగాడు సచ్చివొయిండు. నా అనేవాల్లెవ్వరు లేని అనాదైంది చంద్రి. ఒక్క పులిరాజే తనకు తోడు.అట్టా ఆలోచిస్తున్న చంద్రి గ్నాపకాల్లోంచి బయటికొచ్చి కళు తుడ్చుకుంది. కాళ్ల దగ్గంకూకోనున్న పులిరాజు తలపై నెనరుగా నిమిరింది. గప్పుడే ఆటో ఆపి.. "ఇంజన్ బౌలి రైతుబజార్.." అని కేకేసిండు ఆటో డ్రైవర్."నేను దిగుత అన్న!" అనుకుంట.. బిడ్డను భద్రంగ వట్కొని ఆటో దిగింది చంద్రి.పులిరాజు సుత కిందికి దుంకింది. మెల్లకన్ను గుర్విగాడు గుడా గాడనే దిగిండు.అక్కడ జనం కిక్కిరిసి ఉన్నరు. వాహనాలతోని ట్రాఫిక్ జామ్ అయింది. రైతుబజార్ వైపు నడుస్తోన్న చంద్రి పక్కకెళ్లి.. ఓ కారు మెల్లంగ వోతున్నది. అందులంగ ఒకతను కారు అద్దాలు కిందికి దింపి గుట్క నమిలి తుపుక్కున ఉమ్మేసిండు. అది పులిరాజు మీద వడింది. మల్ల గుడా పులిరాజు వైపు సూస్కుంటనే కాండ్రించి ఉమ్మేసిండు. తెల్లటి పులిరాజు మీన గుట్కా మరకలు గలీజుగ అగ్పడ్తున్నయి. గవ్విటిని సూశిన చంద్రికి ఒల్లు మండింది."గిదేంది సారూ? కళ్లు అగ్పడ్తలేవా? అది మనలాంటి జీవి గాదా? దానిమీద అట్టా ఉమ్మేసినరేందీ?" అనడిగింది. అతను చంద్రి వైపు ఈసడింపుగా చూసి.. డ్రైవర్‌ను కారు ఆపమని సైగ చేసిండు. కిందికి దిగి మల్ల పులిరాజుమీద కాండ్రించి ఉమ్మేసి.. "మల్ల గుడా ఊసిన! అయితేందీ? ఏం చేస్తవ్?" అన్నడు దబాయింపుగా.తట్టుకోలేనంత కోపమొచ్చింది చంద్రికి. అది కుక్క కాదు. తన బిడ్డ లెక్క. దానిమీద ఉమ్మేసి, పైయంగా దబాయిస్తే ఊకుంటదా చంద్రి? "ఏం సారూ? నూ మనిషివేనా? అన్నం తింటున్నవా? గడ్డి తింటున్నవా?" అనడిగింది.దాంతోని అతని అహం దెబ్బ తిన్నది. కోపంగా చంద్రి చెంపమీద ఛెళ్లున దెబ్బేసిండు. బలహీనంగా ఉన్న చంద్రి తూలి కింద వడింది. ఒళ్లోని బిడ్డ గుడా కిందవడి ఏడుస్తోంది. ఆడ్నే ఉన్న గుర్విగాడు గమనించి బిడ్డను గబుక్కున ఎత్తుకొని.. ఏడుస్తున్న బిడ్డను సంజాయిస్తుండు. కింద వడిన చంద్రి సివంగిలా పైకిలేసి.. తనని కొట్టినతని చొక్కా వట్టుకొని గట్టిగా ఊపి ఇసిరేసింది. అతను తూలి పడబోయి నిలదొక్కుకొని.. మల్ల చంద్రిని కొట్టటానికి చేయెత్తిండు. గింతల్నే జరిగిందంతా చూస్తున్న ఒకతను అడ్డమొచ్చి.. ఆ కొట్టినోని చేయి పట్టుకొని.. "ఏందిరాబై తమాషా జేస్తున్నవా? తప్పు చేస్తవ్!అన్నడు కానిస్టేబుల్."నాకేం బయమా? స్టేషన్కు వస్త సార్! ఏం జరిగిందో? తప్పు చేసిందెవలో స్టేషన్లనే తేలాలే!" అన్చెప్పి.. గుర్విగాని తానున్న బిడ్డని తీస్కొని పోలీస్టేషన్ వైపు నడిచింది చంద్రి.ఉమ్మేసినతను డ్రైవింగ్ చేస్తున్నతన్ని.. 'నువ్వెళ్లు!' అన్నట్లు సైగ జేసిండు.ఆయినె కారు స్టార్ట్ చేయంగనే.. కానిస్టేబుల్ కారుకు అడ్డం పోయి.. "యాడికి బోతున్నర్ సార్? స్టేషన్‌కు నడువురి!" అని డోర్ తీసి లోపల కూర్చుండు.కారును పోలీస్టేషన్‌కు తోల్కచ్చి ఆపంగనే.. తాళం చేతులు తీసుకొని కారు దిగిండు కానిస్టేబుల్. ఆ కారు నడిపినతను ఆడంగా జారుకునే ప్రయత్నం చేస్తుంటే కానిస్టేబుల్ సూశి.. "నిన్ను సూస్తనే ఉన్న! ఏం సంగతీ? పారిపోదమన్కుంటున్నవ్ లే? కార్ల ఏం రవాణా జేస్తుంరు? నడువు స్టేషన్లకు!" అన్కుంట అతణ్ని లాక్కొచ్చి స్టేషన్‌లో కూర్చోవెట్టిండు.ఇంకో కానిస్టేబుల్ ఉమ్మేసినతన్ని వెంటబెట్కొచ్చిండు. చంద్రి, గుర్విగాడు గుడా ఆపాటికే స్టేషన్కొచ్చింరు. వాళ్లందర్ని ఎస్సైకి చూపించి.. జరిగిన కథంతా చెప్పిండు కానిస్టేబుల్."ఏం సంగతి గుట్కా మహారాజ్? గుట్కా నమిలి ఎక్కడ ఉమ్మేయాలో తెలుస్త లేదా?" అని కోపానికచ్చిండు ఎస్సై. ఇంతల్నే రెండో కానిస్టేబుల్ వచ్చి.. "సార్! కార్ డ్రైవర్ పారిపోటానికి ప్లాన్ జేసిండు. అనుమానమచ్చి స్టేషన్‌కు పట్కొచ్చిన! కార్‌లో ఏమో ఉన్నట్లు అనుమానం గొడ్తుంది!" అంటూ కారు తాళాలు ఎస్సై టేబుల్ మీద పెట్టిండు.కానిస్టేబుల్‌ను తనతో రమ్మని, కారు కాడికొచ్చిండు ఎస్సై శ్యాం ప్రసాద్. కానిస్టేబుల్ కార్ చెక్ చేస్తు.. "సార్!" అని కేక పెట్టిండు."ఏమైందీ?" అని కార్ లోపట్కి సూసిన ఎస్సై.. వెనక సీటు కింద కన్పించిన డ్రగ్స్ పాకెట్లు చూసి షాక్ తిన్నడు. ఆ డ్రగ్స్ కోట్ల విలువైనవి.ఓ కానిస్టేబుల్ అప్పుడే గబగబా వచ్చి.. "సార్! మిమ్మల్ని ఏసీపీ సార్ పిలుస్తుండు!" అన్నడు."మీరిక్కడే ఉండండి! మనం కార్లో చూసింది ఎవరికీ తెలీకూడదు! టేక్ కేర్!" అన్చెప్పి.. ఏసీపీ ఛాంబర్ వైపు పరుగెత్తిండు ఎస్సై .ఆడపిల్ల అని సూడకుండ కొడ్తవ్! సదూకున్నోని లెక్కనే ఉన్నవ్ గదా! గుట్కా తిని ఏడ ఉమ్మేయాలో తెల్వదా? బుద్ధున్నోడు ఎవడైన కుక్క మీద ఉమ్మేస్తడా?" అనడిగిండు.అంతల్నే అక్కడికి ఇద్దరు కానిస్టేబుళ్లు వచ్చింరు. "ఏం జరుగుతుందిక్కడా? ట్రాఫిక్‌ల గీ లొల్లేంది?" అనుకుంట ఆడ గుమికూడినోల్లను ఎల్లగొట్టింరు. "సార్! వీళ్లను స్టేషన్‌కు తీస్కపోండి! వీళ్ల గొడ్వేందో తెలుస్తది!" అన్నడు.. చంద్రిని కొట్టబోతుంటే అడ్డమొచ్చినతను.పోలీస్టేషన్ రైతుబజార్ పక్కనే ఉంటది. "చల్ నడువురి స్టేషన్‌కు! ఏం జరిగిందో స్టేషన్ల చెప్పుకోంరి!" అన్నడు కానిస్టేబుల్."నాకేం బయమా? స్టేషన్కు వస్త సార్! ఏం జరిగిందో? తప్పు చేసిందెవలో స్టేషన్లనే తేలాలే!" అన్చెప్పి.. గుర్విగాని తానున్న బిడ్డని తీస్కొని పోలీస్టేషన్ వైపు నడిచింది చంద్రి.ఉమ్మేసినతను డ్రైవింగ్ చేస్తున్నతన్ని.. 'నువ్వెళు!' అన్నట్లు సైగ జేసిండు.ఆయినె కారు స్టార్ట్ చేయంగనే.. కానిస్టేబుల్ కారుకు అడ్డం పోయి.. "యాడికి బోతున్నర్ సార్? స్టేషన్‌కు నడువురి!" అని డోర్ తీసి లోపల కూర్చుండు.కారును పోలీస్టేషన్‌కు తోల్కచ్చి ఆపంగనే.. తాళం చేతులు తీసుకొని కారు దిగిండు కానిస్టేబుల్. ఆ కారు నడిపినతను ఆడంగా జారుకునే ప్రయత్నం చేస్తుంటే కానిస్టేబుల్ సూశి.. "నిన్ను సూస్తనే ఉన్న! ఏం సంగతీ? పారిపోదమన్కుంటున్నవ్ లే? కార్ల ఏం రవాణా జేస్తుంరు? నడువు స్టేషన్లకు!" అన్కుంట అతణ్ని లాక్కొచ్చి స్టేషన్‌లో కూర్చోవెట్టిండు.ఇంకో కానిస్టేబుల్

# కప్పింగ్ థెరపీ సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు

**- ప్రముఖుల అభినందనలు**

**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రముఖ ప్రకృతి వైద్యులు గా పేరుగాంచడమే కాకుండా, ఆక్యుపంచర్సైన్స్, ఆక్యుప్రెషర్ సైన్స్, ఖైరో ప్రాక్టీస్ (మర్మకల ), డ్రగ్లెస్ థెరపీలో హీలర్ గా అంచలంచలుగా ఎదుగుతున్న . హెచ్ఆర్. జి. సుగుణారావు కప్పింగ్ థెరపీ (హిజామా) లో డిప్లమా కోర్సు పూర్తి చేసి, మరో సర్టిఫికెట్ ని అందుకున్నాడు. ఈనెల 24, 25, 26 వ తేదీలలో, విజయవాడలోని 'నేచురల్ హీలింగ్ సెంటర్' ఆధ్వర్యంలో నిర్వహించిన కప్పింగ్ తెరిపి డిప్లమా కోర్స్ పూర్తిచేసి, ఆ సంస్థ నిర్వాహకులు, ప్రముఖ ట్రైనర్, డాక్టర్. ఎస్. చెన్నఅప్పారావు చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నట్లు హీలర్ సుగుణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కాగా ఆయన్ను కొత్తగూడెంలోనే ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు ప్రముఖ కవి జయరాజు, సభ్యులు డా.బి. కృష్ణయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, సింగరేణి అవిశ్రాంత జీఎం శనగ వెంకటేశ్వర్లు, ఏజీఎం గోనే శ్రీకాంత్, కె హెచ్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు తుమ్మలపల్లి ప్రసాద్, తెలుగు వెలుగు ఛానల్, పూర్ణ మొబైల్



అధినేత పూర్ణ చందర్ రావు, ప్రముఖ సింగర్ వెంకట ముత్యం ల తో పాటు, తోటి హీలర్స్ స్వప్న, మంగ, రవికుమార్ అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా సుగుణారావు మాట్లాడుతూ..చాలా అద్భుతమైన కప్పింగ్ (హిజమా) పద్ధతుల ద్వారా



సున్నత్, డ్రై, ఫైర్, అక్యుపంక్చర్, వాటర్, ఐస్, మాగ్నెట్, మోక్సా, హెర్బల్, మసాజ్ , ఫేషియల్, ఆయిల్ కప్పింగ్ పద్ధతులలో అనేక రకాల మొండి వ్యాధులను తగ్గించేందుకు వైద్య సేవలను అందిస్తానని తెలిపారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు

**- ఆడిపాడిన మహిళలు**
**- అలరించిన చిన్నారుల కోలాట నృత్యాలు**
**- బతుకమ్మ సంబురాల సాక్షిగా మహిళలు అభివృద్ధి పథంలో సాగాలి**









**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**
భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్ ఆవరణలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా, జీవనాడిగా ప్రతీ ఏటా జరుపుకునే బతుకమ్మను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పూలను పేర్చి బతుకమ్మను తయారు చేసి అరుణ పతాకం ఎగురుతుండగా నృత్యాలు చేశారు. చిన్నారులు చేసిన కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి, జాతీయ సమితి సభ్యులు ఎన్కే సాబీర్ పాషా, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ వేడుక అద్దం పడుతుందని, మహిళలంతా ఒక వేదిక వద్దకు చేరుకుని పండుగ వాతావరణంలో ఐఖ్యతను చాటడం అభినందనీయం అన్నారు. ప్రకృతితో ముడిపడి ఉన్న ఈ వేడుక వాతావరణంలో ఆరోగ్య కరమైన పలు మార్పులను తీసుకొస్తుందని తెలిపారు. బతుకమ్మ సంబురాల సాక్షిగా మహిళలంతా ఆర్థికాభివృద్ధి సాధించాలని, సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అన్యాయాలు అక్రమాలపై భారతజాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించి తోటి మహిళలకు అండగా నిలవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, రత్నకుమారి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**
**- కలెక్టరేట్‌లో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు..**







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:**బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, వివిధ రకాల పూలతో సాంప్రదాయబద్ధంగా, సందేశాత్మకంగా బతుకమ్మలను తయారుచేసి, ఆడి పాడటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా బతుకమ్మ వేడుకలు జిల్లా వ్యాప్తంగా వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం బతుకమ్మ వేడుకల్లో 7వ రోజు వేపకాయల బతుకమ్మను జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మున్సిపాలిటీలు, టీజీవోస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మహిళలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా అధికారులు, ఉద్యోగులతో కలిసి బతుకమ్మలకు పూజ నిర్వహించారు. ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించిన 'జల్ సంచయ్ జన భాగీదారీ' కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 25 లక్షల రూపాయల నగదు బహుమానం అందుకోవడంపై కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కారణమైన మహిళా సంఘాలు, సమాఖ్యలు, అన్ని శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మహిళా సమాఖ్యల ప్రోత్సాహంతో పెద్దఎత్తున చేపట్టిన ఇంకుడు గుంటల నిర్మాణం వంటి చర్యల వల్లే ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. వచ్చిన నగదు పురస్కారాన్ని ప్రతి శాఖ వారీగా వారి అవసరాలకు అనుగుణంగా, అభివృద్ధికి వినియోగించనున్నట్లు వెల్లడించారు. సమిష్టి కృషి ద్వారా సాధించిన ఈ విజయం జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో కూడా ఇలాగే అన్ని శాఖలు కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని జాతీయ స్థాయి పురస్కారాలు సాధించగలమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద గీతాలు, మహిళల సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకోగా, బతుకమ్మ పాటలతో కలెక్టర్ కార్యాలయం మార్మోగింది. ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిసిఒ రుక్మిణి, టీజీవోస్ జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, మహిళా

## ఎస్‌డిఎఫ్ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్-14 అండర్-17

**నల్లగొండ జిల్లా త్రిపురారం మండలం ఆల్ఫా స్కూల్ విద్యార్థి ఎండి సమీర్ ఖాన్** రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు ఎంపిక, నల్గొండ పట్టణంలో ఎస్‌డిఎఫ్ స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో అండర్-14 అండర్-17 ఉమ్మడి నల్లగొండ జిల్లా టైక్వాండో 2025-26 ఛాంపియన్స్ టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ, టోర్నమెంట్లో 150 మంది ప్లేయర్స్ పాల్గొని 48 క్రీడాకారులు బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక, ఆల్ఫా స్కూల్ విద్యార్థి ఎండి సమీర్ ఖాన్ ??బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం, విజయానికి పలువురు పుర ప్రముఖులు, ఆల్ఫా స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సోహెల్, స్కూల్ ప్రధానోపాధ్యాయులు సలీం అభినందనలు తెలిపారు, సమీర్ టైక్వాండో కోచ్ యూనుస్ కమల్ కు ధన్యవాదాలు తెలిపారు.



# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దాం

**చర్చ :- దమ్మపేట సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రామ** జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. లింగాలపల్లి, జమేదార్ బంజార గ్రామాల లో జరిగిన సభస్సు లో వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని,దీనివలన నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రపంచం లోని మిగతా దేశాల్లో




బానిస వ్యవస్థ ఏర్పడినపుడు, బానిసలు ఎటువంటి పరిస్థితులలో కూడ స్వాతంత్రులుగా గాని యజమానులుగా కానీ కావడానికివీలు లేదనే శాశ్వత నిషేదాలు లేవుఅని అన్నారు కాబట్టి వర్ణాల మధ్య కానీ కులాల మధ్య కానీ ఉన్న తేడాలు బద్దలు కాలేదు అలాంటి గొప్ప విప్లవాత్మక మార్పు వర్గ ప్రతిపాదికగా జరిగే వర్గ పోరాటాల ద్వారానే జరుగుతుందని ఈ దృక్పథంతో మనం కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను ఆ గొప్ప విప్లవ లక్ష్యంతో విజయవంతంగా మనమందరం



శక్తిమేరకు కొనసాగించాలని అని అన్నార ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు పండూరి వీరబాబు, కుంజా కాంతారవు, తామా రాముడు, కాక రమేష్, వాడే గిరి, సున్నం నారాయణ, కాక మహాలక్ష్మి, సున్నం లక్ష్మి వాడే జయ,కుంజా పాపరావు, తాటి వెంకటేష్,సున్నం జగన్, ఊకె మహేష్, గంగరాజు,తాటి రాఘవమ్మ, తాటి నిర్మల, కోర్రి దుర్గ, సుమ, తదితరులు పాల్గొన్నారు.

# ఆడవాళ్లే పుడమికి ఆనవాళ్లు

**%-% ప్రకృతిని ప్రేమిస్తేనే మానవ జీవితం మనుగడ**
**%-% వీరనారీమణుల ఆశయ సాధన సమితి బతుకమ్మ వేడుకల్లో ప్రకృతి కవి జయరాజు**
**%-% ఖమ్మంలో ఘనంగా బహుజన బతుకమ్మ వేడుకలు**









**చర్చ, ఖమ్మం:**
ఆడపిల్లను పుట్టనివ్వు... ఎదగనివ్వు.. చదవనివ్వు.. అభివృద్ధి చెందనివ్వు... ఆడవాళ్లే పుడమికి ఆనవాళ్లు... ఆడజన్మ లేనిదే మానవునికి అమ్మ లేదు... శిలా శిల్పం అన్ని ఆడవారే... ఈ సృష్టిలో మానవ నిర్మాణం అంతా ప్రకృతిలోనే ముడిపడి ఉందని ప్రముఖ ప్రకృతి కవి, ప్రజా కవి జయరాజు స్పష్టం చేశారు. శుక్రవారం రాత్రి ఖమ్మం లో వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో బహుజన బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథి గా ప్రకృతి కవి జయరాజుతోపాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ జిఆర్ గ్రీష్మ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ సాదిక్ అలీ, విద్యావంతుల వేదిక కన్వీనర్ ముల్కా సురేష్, బామ్ సెఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు విజయ కుమారి, న్యాయసలహా దారులు నజీమా, ప్రముఖ సామాజిక ఉద్యమకారులు బద్రునాయక్, ఆర్.పి.ఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు సంజీవరావు, వీరనారీమణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు ఝాన్సీ బాయి, సావిత్రిబాయి ఆశయ సాధన సమితి గౌరవాధ్యక్షురాలు ఉషా నాయక్, తదితరులు హాజరయ్యారు. వీరనారీమణుల సంఘం ఉపాధ్యక్షురాలు బానోతు అమలాబాయి అధ్యక్షతన జరిగిన ఈ బహుజన బతుకమ్మ వేడుకలకు హాజరైన అతిథులు ప్రసంగించారు. ఈ సందర్భంగా కవి జయరాజు మాట్లాడుతూ... మానవజన్మ నిర్మాణం అంతా ప్రకృతితోనే ముడిపడి ఉందన్నారు. మనిషి వదిలే విషవాయువులు పీల్చి అమృతం లాంటి ఆక్సిజన్ ఇచ్చేది ప్రకృతి మాత్రమే అన్నారు. ప్రకృతి లేకపోతే ఆక్సిజన్ లేదని ఆక్సిజన్ లేకపోతే మానవ మనుగడ లేదని జయరాజు అన్నారు. చెట్టును ప్రకృతిని అడవిని బతుకమ్మను వదిలిపెడితే మానవాళికి భవిష్యత్తు లేదని జయరాజు అన్నారు. ప్రకృతికి దగ్గరగా ఉన్న వాళ్ళే ఆయురారోగ్యాలతో మనుగడ సాధిస్తారని ఆయన అన్నారు. 20 సంవత్సరాల క్రితం తాను క్యాన్సర్ తో బాధపడి ప్రకృతిని శోధించి ప్రకృతితో మమేకమై ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నాను అన్నారు. ఇలాంటి ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగని ఇలాంటి విలువైన పండుగ ప్రపంచంలో మరెక్కడ లేదని జయరాజు అన్నారు. ప్రకృతిని పూలను పూజించే జరుపుకునే ప్రకతి పూల పండుగ బతుకమ్మ ప్రపంచానికి ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో ఆడి పాడగా, వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్రబాయి, జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి, జిల్లా అధికార ప్రతినిధి త్రివేణి, జిల్లా కార్యదర్శి స్పందన జిల్లా నాయకురాలు కవిత, సరోజిని, లలిత, విజయలక్ష్మి, స్వాతి, లత, ప్రమీల, భవాని ఝాన్సీ, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు వీరన్న నాయక్, రవీందర్ నాయక్, సురభి నాయక్, నాగేంద్ర నాయక్, గాయకులు కొమ్ము రమ, ఫకద్దీన్, న్యాయ సలహాదారులు నజీమా, న్యాయవాదులు వంజాకుల లక్ష్మీనారాయణ, రామయ్య, తదితరులు పాల్గొన్నారు%-% విజయనగర్ కాలనీలో...ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో ఏడో రోజు వేపకాయల బతుకమ్మలను అత్యంత వైభవంగా నిర్వహించారు . మహిళలు సకినాల పిండిని వేపకాయల్లా తయారు చేసి నూనెలో కాల్చి గౌరమ్మకు నైవేద్యంగా పెట్టి బతుకమ్మలను రకరకాల పువ్వులతో ఏడు వరుసల్లో పేర్చుకొని వచ్చి మహిళలందరూ ఒకే రకమైన చీరలు ధరించి ఆటపాటలతో కోలాటాల నత్యాలు చేయడం చూపరులను ఆకట్టుకున్నాయి . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మల నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు .

# ప్రస్తుత పట్టణాలను విస్మరిస్తున్న ప్రభుత్వం


**%-% ఫ్యూచర్ సిటీల పేరుతో గొప్పలకు పోతున్న పాలకులు**
**%-% సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**

**చర్చ, ఖమ్మం:**ప్రస్తుత నగరాలను విస్మరించి ఫ్యూచర్ సిటీలను నిర్మించడం వల్ల పేద ప్రజలకు ఉపయోగమేమీ లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఖమ్మం నగర పరిధిలోని త్రీ టౌన్ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని, త్రీ టౌన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఎం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బోస్ సెంటర్ నుండి కాల్వ ఒడ్డు సెంటర్ వరకు నిర్వహించిన పాదయాత్ర ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం 31వ డివిజన్ కార్పొరేటర్ యర్ర గోపి అధ్యక్షతన జరిగిన సభలో పోతినేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తూ మేము తెలంగాణ రాష్ట్రాన్ని బాగా అభివృద్ధి చేస్తామని, భారతదేశంలో ఉన్న రాష్ట్రాలతో మా పోటీ కాదు... ప్రపంచంలో ఉన్న ముఖ్యమైన నగరాలతో మేము పోటీ పడతామని చెప్పి పాత నగరాలను విస్మరించి ఫ్యూచర్ సిటీలు నిర్మిస్తామని ఎంతో గొప్పలు చెప్తున్నారని ఆరోపించారు. ఒకపక్క పాత నగరాలు ప్రజా సమస్యల నిలయంగా మారుతున్నాయని పాత నగరాలు పట్టించుకోకుండా ఫ్యూచర్ సిటీ నిర్మించడం వల్ల ఉపయోగం ఏమిటని ఆయన ఈప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పేద ప్రజలు ఎక్కువగా నివసించేది పాత నగరాలలోనేనని, పాత నగరాలను విస్మరించడం అంటే పేద ప్రజలను అభివృద్ధి నుంచి దూరం చేయడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన జిల్లాల్లో ఖమ్మం జిల్లా ఒకటి అని, అలాంటి ఖమ్మం జిల్లా నడిబొడ్డున ఉండి వ్యాపార, రాజకీయాల నిర్వహణకి ముఖ్యమైన కేంద్రంగా ఉన్న త్రీ టౌన్ ప్రాంతం సమస్యల వలయంలో చిక్కుకొని విలవిలలాడుతుందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్రీ టౌన్ ప్రాంతం అభివృద్ధి కి నిధులు కేటాయించి నగర అభివృద్ధి కి పాటు పడాలని డిమాండ్ చేశారు. లేనిఝెడల




తమ పార్టీ ఆద్వర్యంలో దశాల వారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ నందిపాటి మనోహర్, మెరుగు సత్యనారాయణ, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ రావు, పత్తిపాక నాగ సులోచన, బండారు యకయ్య, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు వీరబాబు, రంజిత్, ఎస్కే ఇమామ్, శీలం వీరబాబు, ఎస్‌కే సైదులు, మల్లికార్జున్, త్రీ టౌన్ కమిటీ సభ్యులు పోతురాజు జార్జి, ఎస్ కే బాబు గబ్బేటి పుల్లయ్య, ఎర్ర నగేష్, సారంగి పాపారావు, రంగు, హనుమంతచారి, ఎస్కే. ఖాసీం, ఎస్కే .అమీనా, మీనాల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వ రాగం (హాలుని 'గాథా సప్తశతి' ఆధారంగా రూపొందించిన ప్రణయ గాథ)



కోరికల వలలో చిక్కుకున్న వాని నట్టి కోర్కెలు వెంటాడి యాహరించు ననవసరపు పనుల యందు తనను తాను మనిషి పోగొట్టుకొనుచుండు మాయ కతన (కోరికల వలలో చిక్కుకున్న వాడిని ఆ కోరికలే వెంటాడి నశింపజేస్తాయి. మనిషి మాయలో చిక్కి, అనవసరపు పనులను చేస్తూ, తన ఉనికిని తానే పోగొట్టుకొంటుంటాడు)అది ఒక అంధకూపం. లోపల మనిషి మూలుగు స్పష్టంగా వినిపిస్తున్నది. మరొక సందర్భంలో అయితే సీహ దేవి ఏదో ఒక ఉపాయం చేసి ఆ మనిషిని బయటికి తీసేదే! కానీ, ఇప్పుడున్న పరిస్థితి వేరు. తాము తమ రాజ్యపు సరిహద్దులకు ఈవల ఉన్నారు. రథం, రథసారథి ఎక్కడ ఉన్నారో వెతుక్కోవాలి. ఇంకొక గడియ గడిస్తే పొద్దుగూకేటట్లు అనిపిస్తున్నది.వీళ్లు ఇట్లా అయోమయంగా దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతుండగానే.. దూరాన ఇద్దరు మనుషులు కనిపించినారు. చేతులు ఊపుతూ వాళ్లను దగ్గరికి రమ్మని కేకలు వేసినారు రోహ, సీహ. కొంచెం ప్రయత్నం చేయగానే వాళ్లు గమనించి పరుగెత్తుకొని వచ్చినారు. అందులో ఒకడు తమ రథసారథి కహిలుడు. ఇంకొకరు బౌద్ధ సన్యాసి. తథాగతునికి శరణు పలికినారు ఇద్దరూ."అమ్మా! మీరు ఇక్కడ ఉన్నారా? మీ కొరకు వనమంతా వెతుకుతున్నాను. పదండి తల్లీ! తొందరగా వెళదాం. ఇది మన రాజ్యం కూడా కాదు. మీరు మన పొలిమేరలు దాటి వచ్చినారు. పొద్దు గూకేలోపు మనం ఇక్కడినుండి వెళ్లవలసినది" అన్నాడు కహిలుడు."అది సరేగానీ, ఈ పాడుబడిన బావిలో ఎవరో పాంథుడు పడిపోయినట్లు ఉన్నాడు కహిలా! అతన్ని కాపాడటం మన విధి. ముందు ఆ పని చూడండి" అన్నది రోహ."అమ్మా! మనకు అంత సమయం లేదు.." అని ఇంకా ఏదో చెప్పబోయినాడు కహిలుడు."తల్లులారా! మీది మెత్తని మనసు. ఆపదలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవడం మానవ ధర్మం. బుద్ధ దేవుడు సెలవిచ్చిన సంఘం శరణం గచ్ఛామి పరమార్థం ఇదే. సారథి శ్రేష్ఠా! మనం ఇద్దరమూ పూనుకుంటే ఎక్కువ సమయం పట్టదు" అన్నాడు సన్యాసి.

"మేము కూడా సహకరిస్తాం. త్వరపడండి!" ఉత్సాహంగా అన్నది సీహ. కహిలుడు వాదించి మరికొంత సమయం వృథా చేయదలచుకోలేదు. ఆ బౌద్ధ సన్యాసికి అభివాదం చేసి, చేరువలోనున్న ఒక పెద్ద చెట్టు తీగను ఖడ్గంతో నరికి తీసుకొని వచ్చినాడు. దానిని బావిలోకి "పాంథ కిశోరా! బయటికి రా! నీకేం భయంలేదు. ఇదిగో ఈ తీగను పట్టుకొని పైకి ఎగబాకు" లోనికి తొంగి చూస్తూ, బిగ్గరగా అరిచినాడు. లోపలి నుండి సమాధానం లేదు కానీ మనిషి మూలుగు శబ్దం అధికమైంది. అతడేదో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నట్లు అనిపిస్తున్నది కానీ మాట స్పష్టంగా వినిపించడం లేదు. కహిలుడికి విసుగు, అసహనం అధికం అవుతున్నాయి. 'ఈ సన్యాసి ఎవడో చివరకు నా వృత్తికి ఎసరు పెట్టేటట్లు ఉన్నాడు' అనుకుంటూ అతని వంక చురచురా చూసినాడు. ఆ సన్యాసి పేరు మాధవుడు. చెరగని చిరునవ్వుతో కహిలుని చూసి..

"నాయనా! కొంచెం ఓపిక వహించు. ఈ కూపములోనికి దిగి, ఆ అభాగ్యుని నేను పైకి కహిలుడు ఏదో అనబోయే లోపు%ఔ% "మంచి ఉపాయం స్వామీ! తమరు ఆ పని చేస్తే, మేము ముగ్గురమూ ఈ తాడు పట్టుకుంటాము" అన్నది రోహ.అందుకు కహిలుడు.. "అట్లయితే మీరు ఇతణ్ని లోపలికి వెళ్లనీయండి. ఈ లోపున నేను రథము తీసుకొని వస్తాను" అని ఆ తీగను మెరుపు తీగలిద్దరికీ ఇచ్చి, రథం కోసం పరుగెత్తినాడు.

ఆ సోదరీమణులు తీగను పట్టుకోగా, మాధవుడు దాని ఆధారంగా నూతిలోనికి దిగినాడు.అక్కడ పోదన నగరంలో%ఔ% మల్లికాపురం వెళ్లనవసరం లేదని తల్లి చెప్పడం విని మిత్రుడు పడుతున్న అవస్థ చూసి.. 'ఏదో ఒకటి చేయాలి ' అనుకొన్న వామదేవుడు.

"అది కాదు చిన్నమ్మా! నీవు తననే పంపిస్తావని అనుకొని, జయసేనుడు అందుకు సంసిద్ధమవుతున్నాడు" అనేసినాడు. "పిచ్చివాడు!" వామదేవుని మాటలను తేలికగా తీసుకొని, కొడుకును ముద్దుగా మందలిస్తూ, తన ఆంతరిక మందిరం వైపు సాగిపోయింది సిరిసత్తి.

"మిత్రమా! ఇదేమి విపత్కరం? నేను ముందుగా నా అందాల దయిత (భార్య)ను చూడాలని అనుకున్నాను కదా! ఆరోజు పరస్త్రీ అనుకుని చూడటానికి జంకి, సరిగ్గా చూడలేదు. తను నా భార్య అని తెలిసిన క్షణం నుంచి మనసు మనసులో లేదు. ఇప్పుడు తానే వెళ్తానంటున్నది అమ్మ. నన్ను వెంట తీసుకొని వెళ్లనని చెప్పకనే చెప్పింది. నేటికి నాలుగవ రోజున ఆమె వెళ్లి, ఐదవ రోజున అక్కడ ఉండి, ఆరవ రోజు ఇక్కడికి తీసుకొస్తే%ఔ%.ప్! కష్టం!!! అన్ని రోజులు నా రోహను నేను చూడకుండా ఉండలేను" తీవ్రంగా తల విదిలించినాడు జయసేనుడు.

ఇద్దరూ ఆలోచనలో పడ్డారు. "కొంచెం ప్రమాదకరం! అయినా నువ్వు సిద్ధమైతే ఒక ఉపాయం ఉన్నది" చివరకు అన్నాడు వామదేవుడు. "నా ప్రియ భామిని కోసం ఎంత ప్రమాదమైనా ఎదుర్కొనడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అన్నాడు జయసేనుడు. వామదేవుడు తన ఆలోచనను జయసేనునికి తెలియజేసినాడు. అది విని ఉబ్బితబిబ్బైనాడు జయసేనుడు.

అలసుద్ది%ఔ% నీలమేఘ ఛాయలో మెరిసిపోయే పదారేండ్ల పిల్ల. మౌనంగా తన పని తాను చేసుకుని పోయే ముగ్ధ. నోరు తెరిచిందా.. ముత్యాల వంటి మాటలతో ఆకట్టుకునే జాణ. అవసరమైతే నలుగురిని అవలీలగా ఎదుర్కొని, మట్టికరిపించగల సాహసి. దాని నడక కరి. నవ్వు వెన్నెల సిరి. దొరసాని పిలుపునందుకొని వినమ్రంగా నిలుచున్నది.

అలసుద్దిని ఆపాద మస్తకం చూస్తూ.. "ఏందే సుద్దీ! మీ అయ్య నీ మనువు కోసం ఏమన్నా యత్నాలు చేస్తున్నాడా ?" అంది సిరిసత్తి. ఆ ప్రశ్నలో ఒక ఆత్మీయత, ఒకింత వాత్సల్యం కలగలిసి ఉన్నాయి. అలసుద్ది మాట్లాడలేదు. సిగ్గుతో తలవంచుకొని నేలమీద పిచ్చి గీతలు గీస్తున్నది.. బొటనవేలుతో."అంతఃపురంలో పని మానేస్తావా?" అడిగింది సిరిసత్తి. వెంటనే అడ్డంగా తల ఊపింది అలసుద్ది."నా దగ్గర మానేస్తావా?" మరో ప్రశ్న సంధించింది మరింత వేగంగా యజమాని. కాదన్నట్లు తల అడ్డగా తిప్పింది సుద్ది. "కానీ, మానేయాలి!" 'ఎందుకు?' అన్నట్లు గుడ్లు వెళ్లబెట్టింది అలసుద్ది. "భయపడకు! ఇకపై నీవు పూర్తిగా చిన్నమ్మ గారి సేవలో కాలం గడుపవలసి ఉంటుంది" నవ్వుతూ అన్నది సిరిసత్తి. అలసుద్ది మొఖం విచ్చుకున్నది. అంతలోనే చిన్నరాణి ఎవరన్న ప్రశ్న ఉదయించింది మనసులో. అయినా అడుగ లేదు. అడగకుండానే అమ్మగారు చెబుతారని దానికి తెలుసు."ఎవ్వరని అడగవేందే మూగనోమూ%ఔ% నేనే చెప్తానని తెలుసు. మాట వెచ్చించదు, గడుసు పిండం! సరే.. నాకు తప్పదు కదా! చిన్నరాణి అంటే ఎవరనుకున్నావు? మా జయ భార్య. ఎల్లుండే వెళ్లి తీసుకొని రావాలి! నువ్వు వస్తావా?". "అట్లనే అమ్మ!" అని సంతోషం పట్టలేక నోరువిప్పింది అలసుద్ది. వచ్చిన పని అయిపోయినట్లు అక్కడినుండి కదలబోయింది."ఆగు!" అంటూ అలసుద్దిని ఆపి.. "ఎల్లుండి అంటే ఎల్లుండి కాదు, మూడు రోజుల తర్వాత" అన్నది సిరిసత్తి.నడకలో వేగం తగ్గించి.. యజమాని చెప్పిన మాట వింటున్నది అలసుద్ది. "నీవు వెళ్లి"నా దగ్గర మానేస్తావా?" మరో ప్రశ్న సంధించింది మరింత వేగంగా యజమాని. కాదన్నట్లు తల అడ్డంగా తిప్పింది సుద్ది. "కానీ, మానేయాలి!" ఆజ్ఞాపించినట్లు అన్నది సిరి.'ఎందుకు?' అన్నట్లు గుడ్లు వెళ్లబెట్టింది అలసుద్ది. "భయపడకు! ఇకపై నీవు పూర్తిగా చిన్నమ్మ గారి సేవలో కాలం గడుపవలసి ఉంటుంది" నవ్వుతూ అన్నది సిరిసత్తి. అలసుద్ది మొఖం విచ్చుకున్నది. అంతలోనే చిన్నరాణి ఎవరన్న ప్రశ్న ఉదయించింది మనసులో. అయినా అడుగ లేదు. అడగకుండానే అమ్మగారు చెబుతారని దానికి తెలుసు."ఎవ్వరని అడగవేందే మూగనోమూ%ఔ% నేనే చెప్తానని తెలుసు. మాట వెచ్చించదు, ఆ కువిందుని పంపించు"పక్క గదిలోనే పని చేస్తున్న కువిందుడు ఆ మాటలు విని అమ్మ గారి ముందుకు వచ్చి నిలబడ్డాడు."కువిందూ! రేపు నీవు మల్లికాపురికి పోవాల్సింది" అన్నది ఆజ్ఞాపిస్తున్నట్లు సిరిసత్తి. "ఆజ్ఞ తల్లీ!" అన్నాడు తలవంచుకొని కువిందుడు. "మల్లికాపురిలో ఎవరుంటారో నీకు తెలుసు కదా?""తెలుసునమ్మా! మన జయసేనుల వారి అత్తగారు ఉంటారు" అన్నాడు తడుముకోకుండా.

# బీసీ రిజర్వేషన్లపై మరోసారి హైకోర్టును ఆశ్రయించిన మాధవరెడ్డి

**హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి మరోసారి రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన్ని ఆశ్రయించారు. మూడు రోజుల క్రితం రిజర్వేషన్లపై ఆయన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్ ఎలా వేశారశని హైకోర్టు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కొట్టివేసింది. అయితే బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ శుక్రవారం జీవో విడుదల చేసింది. దీనిని సవాల్ చేస్తూ మాధవరెడ్డి మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. హౌస్ మోషన్ పిటిషన్‌కు అనుమతి కోరారు. దీంతో హైకోర్టు రిజిస్ట్రీకి దీనిని పరిశీలిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరుతూ సెప్టెంబర్ 23న హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. మేడ్చల్ మలాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన బుట్టెంగారి మాధవరెడ్డి, సిద్దిపేట జిల్లా చిన్నకోడూరుకు చెందిన జలపల్లి మల్లవ్వ దాఖలు చేశారు. స్థానిక సంస్థలకు నిర్వహించబోయే ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ వ్యతిరేకమని పిటిషనర్లు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను వెలువరించే ప్రయత్నాల్లో ఉన్నదని తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ ప్రకారం రాష్ట్రప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి ఇప్పుడున్న విధంగానే



స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఆ సెక్షన్‌ను తొలగించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని శాసనసభ తీర్మానం చేయడం చెల్లదని ప్రకటించాలని కోరారు. ఈ మేరకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నదని తెలిపారు. ఈ కేసులో ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, పంచాయతీరాజ్ శాఖ, సాధారణ పరిపాలన శాఖల ముఖ్యకార్యదర్శులు, రాష్ట్ర ఎన్నికల సంఘం, మేడ్చల్ మలాజిగిరి, సిద్దిపేట కలెక్టర్లను పేరొన్నారు.పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు జరగాలి.'పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏలో పేరొన్న రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇవ్వాలి. ప్రస్తుతం బీసీలకు 28 శాతం, ఎస్సీలకు 15, ఎస్టీలకు 9 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. ఇదే విషయాన్ని పంచాయతీరాజ్ చట్టం కూడా స్పష్టం చేస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పు మేరకు 50 శాతం వరకే రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. అయితే, బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం వల్ల మొత్తం రిజర్వేషన్లు 68 శాతానికి పెరుగుతాయి. అది సుప్రీంకోర్టు తీర్పుకు, రాజ్యాంగానికి వ్యతిరేకం అవుతుంది. కే కృష్ణమూర్తి వర్సెస్ కేంద్రం కేసులో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదు. పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 285ఏ తొలగింపునకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు అసెంబ్లీ తీర్మానం చేసింది.ఈ తీర్మానానికి గవర్నర్/రాష్ట్రపతి ఆమోదం ఇంకా లభించలేదు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూలు కింద 42 శాతం రిజర్వేషన్లను ప్రవేశపెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయం కీలకం కానుంది. ఇలా చేస్తే న్యాయ సమీక్ష నుంచి మినహాయింపునకు వీలుంటుందో లేదో తేల్చాలి. ఈ విధంగానే తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. అదేవిధంగా తెలంగాణలో కూడా అమలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వం ఉన్నది. తమిళనాడు కల్పించిన రిజర్వేషన్ల వివాదం సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. రిజర్వేషన్లను పెంచుతూ బీహార్ రాష్ట్రం తీసుకువచ్చిన విధానాన్ని న్యాయస్థానం కొట్టేసింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ సరార్ చేసే ప్రయత్నాలు కూడా చెల్లుబాటు కావు. కాబట్టి పాత విధానంలోని రిజర్వేషన్లకు అనుగుణంగానే ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలి' అని పిటిషనర్లు హైకోర్టును కోరారు.ఈ వ్యాజ్యంపై సెప్టెంబర్ 24న న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం ఏదైనా ఆర్డర్ ఇచ్చిందా అని పిటిషన్‌ను ప్రశ్నించారు. వివిధ పేపర్లలో వచ్చిన కథనాల ఆధారంగా పిటిషన్లు వేయడం ఏండని మండిపడ్డారు. మీడియా వార్తల ఆధారంగా పిటిషన్లు వేయడం సరికాదని పిటిషన్‌ను కొట్టివేశారు.

# హైదరాబాద్ సీపీగా సజ్జనార్ తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీపీ) గా వీసీ సజ్జనార్ నియమితులయ్యారు. ప్రస్తుత సీపీ.. సీవీ ఆనంద్ హోం సెక్రెటరీగా నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో భారీగా ఐఏఎస్, ఐపీఎస్ లను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం శనివారం ప్రకటన విడుదల చేసింది.. కాగా.. గతంలో కూడా సజ్జనార్ హైదరాబాద్ సీపీగా పనిచేశారు.ఐపీఎస్‌ల బదిలీలు ఇలా.హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విజయ్‌కుమార్, హోంశాఖ సెక్రటరీగా సీవీ ఆనంద్, ఎండీగా నాగిరెడ్డి, ఫైర్ డీజీగా విక్రమ్‌సింగ్, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌గా రఘునందన్‌రావు, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా



శిఖా గోయల్, గ్రేహౌండ్స్ ఏడీజీగా అనిల్ కుమార్, హైదరాబాద్ క్రైమ్స్ అడిషనల్ సీపీగా శ్రీనివాసులు, హైదరాబాద్ అడిషనల్ శాంతిభద్రతల తఫ్సీర్ ఇక్బాల్, వెస్ట్‌జోన్ డీసీపీగా అనురాధ, సిద్దిపేట సీపీగా విజయ్‌కుమార్, నారాయణపేట ఎస్పీగా వినీత్, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా సింధు శర్మ, రాజేంద్రనగర్ డీసీపీగా యోగేష్ గౌతమ్, మాదాపూర్ డీసీపీగా రీతిరాజ్ నియమితులయ్యారు.తెలంగాణ ప్రభుత్వం సురేంద్ర మోహన్‌కు వ్యవసాయశాఖ బాధ్యతలు అప్పగించింది. అలాగే.. రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా హరిత, స్పెషల్ సెక్రటరీగా సందీప్‌కుమార్ ఝా, పౌరసరఫరాల కమిషనర్‌గా స్టీఫెన్ రవీంద్ర, పొలిటికల్ సెక్రటరీగా రిజ్వీ నియమితులయ్యారు.

# కాంట్రాక్ట్ కార్మికులపై వివక్షతను వీడాలి

**కాంట్రాక్ట్ కార్మికులపై వివక్షతను వీడాలి**

**%-% బోనస్ 15 శాతం, కోల్ ఇండియా వేతనాలు చెల్లించాలి**

**%-% ఇఫ్టూ రాష్ట ఉపాధ్యక్షులు జె.సీతారామయ్య**

**%-% జీఎం కార్యాలయం వద్ద ఐఎఫ్‌టియు ధర్నా**

**చర్చ సింగరేణి కొత్తగూడెం**

సింగరేణి యాజమాన్యం ఒకే కుటుంబం అంటూనే కాంట్రాక్టు కార్మికుల శ్రమను కాంట్రాక్టర్లకు దోచిపెడుతుందని, వివక్షతతో పేద కాంట్రాక్టు కార్మికుల కడుపులు కొడుతుందని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ), సింగరేణి ఓబి ఆపరేటర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, సింగరేణి సులబ్ వర్కర్స్ యూనియన్, మోటార్ వర్కర్స్ యూనియన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు ప్రకటించిన బోనసు రూ.500లు అంటే రోజుకు రూ.1.30 పైసలని, ఇది సింగరేణి లాభాలలో సమాన వాటా పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులను అవమానపరచడమేనని ఆరోపించారు. తక్షణమే యాజమాన్యం పునరాలోచన చేసి సింగరేణి సాధించిన రూ.6930 కోట్ల లాభాల నుండి 15%





బోనసు కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో ఓపెన్ కాస్టు,అండర్ గ్రౌండ్ గనులతోపాటు బొగ్గు ఉత్పత్తి, ఉత్పత్తి యేతర ప్రక్రియలో సుమారు 35 వేలమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, పర్మనెంటు కార్మికులు చేసే అన్ని పనులలో ఉంటూ సంస్థ సాధించిన లాభాల్లో కాంట్రాక్టు కార్మికుల శ్రమ కీలకంగా ఉందని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రూ.500 బోనసుగా ఇస్తామని చేసిన ప్రకటన సంస్థలోని పనిచేసే అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులను తీవ్రంగా నిరాశపరిచిందని చెప్పారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు 2013 నుంచి హై పవర్ వేతనాలుచెల్లించాల్సి ఉన్నప్పటికీ చెల్లించకపోవడం వల్ల కాంట్రాక్టు కార్మికులకు తీరని అన్యాయం జరుగుతోందన్నారు. సింగరేణి యాజమాన్యం తక్షణమే స్పందించి సింగరేణిలో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 15% బోనస్ చెల్లించాలని ఇందుకు యాజమాన్యం పునరాలోచన చేయాలని చేయాలని, కోల్ ఇండియాలో అమలుచేస్తున్న హై పవర్ కమిటీ వేతనాలను సింగరేణిలో అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని, సులబ్ కార్మికులకు హెచ్‌పీసీ వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను అమలు చేయించాలని, అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 26 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరంకు ఎస్ఓటు జీఎం కోటిరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్య దర్శి ఎన్.సంజీవ్, మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు శరత్, సులబ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు రాజేశ్వరి, ఉలికి బాబా, వెంకన్న, లక్ష్మి, అవినాష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు రజనీకాంత్ తర్వాత గజినీకాంత్


**హైదరాబాద్, సెప్టెంబర్ 27:** వచ్చే ఎన్నికల్లో రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేయరంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు (శనివారం) కేటీఆర్ సమక్షంలో కొడంగల్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. సొంత నియోజకవర్గ ప్రజలు రేవంత్ రెడ్డిపై రగిలిపోతున్నారన్నారు. కాంగ్రెస్‌ను బొంద పెట్టడానికి స్థానిక సంస్థల ఎన్నికలు మంచి అవకాశమని వెల్లడించారు. కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ గెలవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతు బంధు పథకాన్ని రేవంత్ బంద్ చేస్తారంటూ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి గురించి అందరి కంటే ఎక్కువ కొడంగల్ ప్రజలకే తెలుసన్నారు.కొడంగల్‌కు తిరుపతి రెడ్డే సీఎం..రాజకీయంగా జన్మనిచ్చిన కొడంగల్ భూములను.. తొండలు గుడ్లు పెట్టని భూములంటూ రేవంత్ అవమానించారని మండిపడ్డారు.



'కొడంగల్ రేవంత్ రెడ్డి జాగీరా.. కొడంగల్‌కు రేవంత్ చక్రవర్తి కాదు. కొడంగల్ ప్రజల ఆగ్రహంలో వచ్చే ఎన్నికల్లో రేవంత్, కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోతుంది. తెలంగాణకు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే.. కొడంగల్‌కు తిరుపతి రెడ్డి ముఖ్యమంత్రి. వార్డు మెంబర్ కూడా కాని తిరుపతి రెడ్డికి.. కలెక్టర్, ఎస్పీ వంగి వంగి దండాలు పెడుతున్నారు. అన్నదమ్ములు జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారు. కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రేవంత్, తిరుపతి రెడ్డిలు రిబ్బన్ కట్ చేస్తున్నారు' అంటూ బీఆర్ఎస్ నేత ఎద్దేవా చేశారు.మూసీకి అన్ని కోట్లా..?కమీషన్ల కోసమే రేవంత్ మూసీ ప్రాజెక్టు చేస్తానంటున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. 16 వేల కోట్లలో అయిపోయే దానికి లక్షా 50 వేల కోట్లు ఎందుకు అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. ప్లాన్ ప్రకారమే ఎంబీఏస్ బస్టాండ్‌ను ముంచారని ఫైర్ అయ్యారు. మూసీ పరిహార ప్రాంత ప్రజలను భయపెట్టేందుకే ఒకేసారి 15 గేట్లు తెరిచారని అన్నారు. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడే ఎందుకు ఎంజీబీఎస్ బస్టాండ్ మునిగిందని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పొంగులేటి, మెగా కృష్ణారెడ్డికి దోచి పెడుతున్నారని ఆరోపించారు. కొడంగల్ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర మొదలవుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

**నాగర్ కర్నూల్ :** మండలంలోని మంతటి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్ముల నిరంజన్ మేస్త్రీ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మంతటి బీఆర్ఎస్ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కేటీఆర్ సమక్షంలో. .హైదరాబాద్ : అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. పలువురు కాంగ్రెస్ నేతలు కారెక్కారు. అచ్చంపేట నియోజకవర్గం, చారగొండ మాజీ ఎంపీపీ, సర్పంచ్ గుండె నిర్మల, విజేందర్ గౌడ్ దంపతులు కాంగ్రెస్ పార్టీని వీడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో వీరు



గులాబీ గూటికి చేరారు. విజేందర్ గౌడ్, నిర్మలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు కేటీఆర్. ఈ



కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డితో పాటు పలువురు నేతలు ఉన్నారు.

# 5 ఏళ్ల తర్వాత మంజీరా బ్యారేజ్‌కి ఈ స్థాయి వరద



**సంగారెడ్డి, సెప్టెంబర్ 27 :** ఇరవై ఐదేళ్ల తర్వాత మంజీరా బ్యారేజ్‌కి ఆ స్థాయి వరద వచ్చిందని హైదరాబాద్ మెట్రో వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి చెప్పారు. సంగారెడ్డిలో ఆయన ఇవాళ వరద పరిస్థితి మీద ప్రెస్ మీట్ నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి వరద పరిస్థితులపై నిరంతరం సమీక్ష చేస్తున్నారని తెలిపారు.వికారాబాద్ జిల్లాలో భారీ వర్షాలతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ రిజర్వాయర్లకు భారీగా వరద వచ్చిందని, ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఇన్ ఫ్లో తగ్గిందని ఆయన వెల్లడించారు. భారీ వరదకు సంగారెడ్డిలోని మంజీరా బ్యారేజ్ ఫిల్టర్ బెడ్ నీట మునిగిందని వాటర్ బోర్డ్ ఎండీ చెప్పారు. రెండ్రోజుల్లో మంజీరా ఫిల్టర్ బెడ్ ని బాగు చేస్తామన్నారు.

# మూసీ పరివాహక ప్రాంతాల్లో హైడ్రా సహాయక చర్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 27 :** తెలంగాణతో పాటు హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు దంచికొడుతుండటంతో మూసీ పరివాహక ప్రాంతాలకు వరద భారీగా పోటెత్తింది. హైదరాబాద్‌లోని జంట జలశయాల గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు అధికారులు. నగరంలోని మహాత్మా గాంధీ బస్సు స్టేషన్‌కు వరద ప్రవాహం పోటెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అధికారులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ (శనివారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.మూసీ పరివాహక ప్రాంతాల్లో హైడ్రా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. రిటర్నింగ్ వాల్ పడిపోవడంతో ఎంజీబీఎస్‌కు వరద పోటెత్తిందని చెప్పుకొచ్చారు. ఎంజీబీఎస్‌లో డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని తెలిపారు. ప్రస్తుతం ఎంజీబీఎస్‌లో వరద పరిస్థితి అదుపులోకి వచ్చిందని పేర్కొన్నారు. బాధితుల కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. వరద తగ్గే వరకు పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. మూసీ పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ సూచించారు.






# ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై విచారణకు షెడ్యూల్ విడుదల



**హైదరాబాద్ :** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై విచారణకు షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 29న (సోమవారం) ఉదయం 11 గంటలకు ఈ విచారణలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విచారణ జరగనుంది. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య విచారణ, మధ్యాహ్నం ఒంటి గంటకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విచారణ, మధ్యాహ్నం 3 గంటలకు గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విచారణ ఉంటుంది.అయితే అనర్హత పిటిషన్లపై ఎల్లుండి నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఈ సందర్భంగా క్రాస్ ఎగ్జామినేషన్ దశలో న్యాయవాదులు కీలక వాదనలు వినిపించనున్నారు. అక్టోబర్ 1న (బుధవారం) మరోసారి అదే కేసులపై విచారణలు కొనసాగనున్నాయి. పిటిషనర్‌లు, ప్రతివాదుల తరఫున న్యాయవాదులు ప్రత్యక్ష వాదనలు వినిపిస్తారు. స్పీకర్/చైర్మన్ ఆధ్వర్యంలో 10వ షెడ్యూల్ ప్రకారం విచారణ జరపనున్నారు.

# రద్దీగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి

**హైదరాబాద్ :** దసరా పండగకు సొంతూళ్లకు వెళుతుండటంతో హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై రద్దీ పెరిగింది. ఈ నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. ఈ మార్గంలో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. గంటగంటకూ హైదరాబాద్ శివార్లలో ట్రాఫిక్ పెరిగిపోతోంది. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్? నుంచి



హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ జామ్ పెరిగింది. వాహనాల రద్దీతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.కళాశాలకు సెలవులు ఇవ్వడంతో : స్వస్థలాల బాట పట్టారు. (ఆదివారం) నుంచి కళాశాలలకు సెలవులు ప్రారంభం కావడం, పిల్లలకు ఇవాళ వీకెండ్? కావడం, సోమవారం సద్దుల బతుకమ్మతో అందరూ సొంతూళ్లకు పయనమవుతున్నారు. ఇవాళ్టి నుంచే ప్రయాణాలు ప్రారంభించారు. దీంతో హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిలో వాహనాల రద్దీ పెరిగింది. జూనియర్? కాలేజీలకు సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 5 వరకు బోర్డు సెలవులు ప్రకటించారు. ఈసారి అక్టోబర్ 2వ తేదీన గాంధీజయంతి రోజునే దసరా పండుగ వచ్చింది.

# ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్: మంత్రి కందుల




**అమరావతి, సెప్టెంబర్ 27:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ప్రశ్నోత్తరాల్లో భాగంగా గోవా తరహాలో చీరాల ప్రాంతంలో బీచ్ టూరిజం అభివృద్ధిపై చీరాల ఎమ్మెల్యే కొండయ్య ప్రశ్నించారు. దీనిపై పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సమాధానం ఇచ్చారు. బీచ్ పర్యాటకానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందన్నారు. 10 వేల 640 కోట్ల రూపాయలు పర్యాటక రంగంలో పెట్టుబడులు తెచ్చామన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో పర్యాట ప్రాంతాల్లో 50 వేల గదులు ఉండాలనేది లక్ష్యమన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు మేరకు పర్యాటక పాలసీని రూపొందించామని చెప్పారు.పర్యాటకానికి పరిశ్రమ హోదా ఇచ్చామని.. దీని వల్ల పర్యాటక ప్రాజెక్టులకు రాయితీలు ఇచ్చే అవకాశం ఏర్పడిందన్నారు. పర్యాటక ప్రాంతాల్లో హోం స్టేలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. పర్యాటక రంగంలో లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం టూరిజంపై శ్రద్ధ పెట్టలేదని విమర్శించారు. 2028కి హోటల్ రూంల సంఖ్య 50 వేలకు పెరుగుతాయన్నారు. టూరిజంలో ఉద్యోగాల కల్పన తమ పాలసీ అని స్పష్టం చేశారు.2024- 29 ప్రత్యేక టూరిజం పాలసీ అమలులోకి వచ్చిందన్నారు. ఏపీలో పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ వచ్చిందన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి ఏపీలో పెట్టుబడులు కోసం ముందుకు వస్తున్నారని వెల్లడించారు. గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో హోమ్ స్టే ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. స్థానికంగా ఉన్న ఇంటి యజమానులకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. కార్వాన్‌లను ఉపయోగించి... టూరిజం అభివృద్ధి చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ విప్ ఫైర్



**అమరావతి, సెప్టెంబర్ 27:** వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవి రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్రంలోని సమస్యలపై చర్చించేందుకు సభకు రాని వైసీపీ సభ్యుల. జీతాల కోసం మాత్రం దొంగచాటుగా వస్తున్నారంటూ మండిప డ్డారు. ప్రజల పట్ల, వారి సమస్యల పట్ల వైసీపీ ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు మొదలైనప్పటి నుంచి సభకు రాని.. ఆ పార్టీ సభ్యులు జీతాలు తీసుకోడానికి మాత్రం దొంగచాటుగా వస్తారా అంటూ రెడ్డప్పగారి మాధవి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. వైసీపీ ఎమ్మెల్యేలకు దొంగచాటు సంతకాలపైనే శ్రద్ధ ఉందంటూ ఎద్దేవా చేశారు. తమ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సభకు రావాలనే చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. జీతాల కోసం మాత్రం దొంగచాటుగా సంతకాలు పెట్టిపోతున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ ఎమ్మెల్యేలు సభలో ఇక దొంగచాటుగా సంతకాలు పెట్టి తప్పించుకోలేరన్నారన్నారు. ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ద్వారా ఎంతసేపు సభలో ఉన్నారో తెలిసిపోతుందని చెప్పారు. సభకు రాకుండా దొంగ సంతకాలు చేసినవారి జాబితా తమ వద్ద ఉందని ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవిరెడ్డి పేర్కొన్నారు.

# శ్రీశైలం జలాశయానికి పెరిగిన వరద 10 గేట్లు ఎత్తి నీటి విడుదల



**శ్రీశైలం :** ఏపీలోని నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీశైలం జలాశయానికి వరద పోటేత్తుతుంది. ఎగువ భాగాన కురుస్తున్న భారీ వర్షాల వల్ల జలాశయానికి జూరాల సుంకేశుల ప్రాజెక్టుల నుంచి బారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ముందు జాగ్రత్తగా అధికారులు 10 గేట్లను 12 అడుగుల ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4,04,658 క్యూసెక్కుల నీరు వస్తుండగా 3,81,392 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 5 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,237 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు . ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 883 అడుగుల వరకు నీరు ఉంది. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గాను 204.35 టీఎంసీల నీరు నిలువ ఉందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

# కాఫీ గోలతో విలువైన ప్రశ్నలు రాకుండా చేశారు



**అమరావతి, సెప్టెంబర్ 27:** ఏపీ శాసనమండలిలో కాఫీ రగడపై మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. కాఫీ, టీల కోసం మండలిలో వైసీపీ దెబ్బలాడటం దౌర్భాగ్యమని మండిపడ్డారు. శాసనసభలో ప్రశ్నలకు వైసీపీకి అవకాశం ఉన్నా రావట్లేదని.. మండలికి వచ్చిన వారు కాఫీ, టీల కోసం దెబ్బలాడటం సిగ్గుచేటంటూ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ వైసీపీ కాఫీ, టీ కోసం చేసిన గొడవ వల్ల మండలిలో ప్రశ్నలే రాకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న ఎస్టీలకు పట్టాలు ఇచ్చే విలువైన ప్రశ్నకు వైసీపీ తమ కాఫీ గోలతో సభ ముందుకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు.వైసీపీ చంపిన చంద్రయ్య కొడుక్కి ఉద్యోగం ఇవ్వటాన్ని తప్పుపట్టటం దుర్మార్గమన్నారు. వివేకా కూతురు సునీతను వైసీపీ వదిలేసినట్లుగా.. ప్రాణాలు కోల్పోయిన తమ కార్యకర్తల బిడ్డల్ని వదిలేయలేమని స్పష్టం చేశారు. 'వైసీపీ హయాంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నా హ్యాండ్ బ్యాగ్ మొత్తం తీసి తనిఖీ చేశారు. ఓ మహిళ సభ్యురాలి హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయటం ప్రోటోకాలా' అంటూ గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కాగా... ఈరోజు కాఫీ విషయంలో మండలిలో రగడ చోటు చేసుకుంది. అసెంబ్లీకి ఒకలా... మండలిలో ఒకలా కాఫీలు, భోజనాలు ఇస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అయితే దీనిపై మంత్రి పయ్యావు మాట్లాడుతూ శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఏం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ సభ్యులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ మోషేన్ రాజు సభను కాసేపు వాయిదా వేయాల్సి ఉంది.

# సినీనటులపై వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్న కామినేని



**అమరావతి, సెప్టెంబర్ 27:** సినీ నటులపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ సభలో వివరణ ఇచ్చారు. రెండు రోజుల క్రితం గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ మోహన్ రెడ్డి వద్దకు వెళ్లిన సినిమా నటులను అవమానించారంటూ తాను చేసి వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు కామినేని ప్రకటించారు. ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ఆయన కోరారు. దీనిపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు స్పందిస్తూ.. ఇది మంచి పరిణామం అంటూ వ్యాఖ్యానించారు.ఈ విషయంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడితో మాట్లాడి ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామని చెప్పారు. కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలపై ఆ తరువాత హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తున్నాయి. ఈ క్రమంలో కామినేని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని రికార్డుల నుంచి తొలగించాలని చెప్పడటంతో వివాదానికి తెరపడినట్లైంది.జనసేన ఎమ్మెల్యేల స్పందన.సినీనటులపై చేసిన వ్యాఖ్యలను కామినేని ఉపసంహరించుకోవడంపై జనసేన ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, బొలిశెట్టి శ్రీనివాస్ స్పందించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. సభలో కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత పరిణామాలు చూశామన్నారు. సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడటం సరికాదనే అభిప్రాయంతో ఎమ్మెల్యే కామినేని ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని చెప్పడం హర్షణీయమన్నారు. కామినేని ఆరోజు చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారని తెలిపారు. సభలో ప్రజా సమస్యల మీద మాట్లాడానికి మాత్రమే తమకు సమయం ఉంటుందని వెల్లడించారు. కేవలం రాష్ట్ర ప్రజల కోసం, అభివృద్ధి కోసం మాత్రమే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జనసేన ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు.

# ఛైర్మన్‌ను ఎప్పుడూ గౌరవస్తాం మంత్రి పయ్యావుల క్లారిటీ



**అమరావతి, సెప్టెంబర్ 27:** విరామం ఏపీ శాసనమండలి సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రొటోకాల్ వివాదంపై చర్చించిన అంశాలను శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభలో వివరించారు. 'మా స్కూలే డిఫరెంట్ స్కూల్..ఛైర్మన్‌ను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఛైర్మన్ ప్రొటోకాల్ విషయంలో పొరపాట్లు జరిగాయేమోననే విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. మా స్కూల్‌లో ట్రైనింగే డిఫరెంట్. మీరు ఆ స్కూలు కాదు కాబట్టి ప్రజాస్వామ్యం అంటే మీకు నవ్వులాటగా ఉంటుంది' అంటూ వైసీపీ సభ్యులను ఉద్దేశించి పయ్యావుల మాట్లాడారు. అత్యున్నత స్థానంలో ఉన్న ఛైర్మన్ స్థానాన్ని తాము, తమ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుందని స్పష్టం చేశారు. ఛైర్మన్‌ను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదన్నారు. ఛైర్మన్ ప్రొటోకాల్ విషయంలో పొరపాట్లు జరిగాయేమోననే విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఇకపై ప్రొటోకాల్ పరంగా సమస్యలు పునరావృతంగా కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి పయ్యవుల కేశవ్ చెప్పారు.ప్రభుత్వానికి ధన్యవాదాలు: మండలి ఛైర్మన్గన సమస్యపై సానుకూలంగా సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వానికి మండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ధన్యవాదాలు తెలియజేశారు. మనం వ్యవస్థను, వ్యక్తులను, సమాజాన్ని ఎప్పుడూ గౌరవించాలని సూచించారు. ఇదే విషయాన్ని అధికారులకూ తెలియజేస్తున్నాని మండలి ఛైర్మన్ మోషన్ రాజు పేర్కొన్నారు.

# వైసీపీ హయాంలోని ఇళ్ల స్థలాలపై అసెంబ్లీలో వాడివేడీ చర్చ.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గత వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలపై చర్చ జరిగింది. దీనిపై నియోజకవర్గం వారిగా.. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వారి స్వరం వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడారు.. గత సీఎం జగన్ సెంటు భూమి పేదలకు ఇచ్చి.. తన కారు గ్యారేజికి 3సెంట్లు భూమిని కేటాయించుకున్నారని ఆరోపించారు. కనిగిరి మండలంలో ఇచ్చిన సెంటు భూమి ఊరికి చివరన ఇచ్చారని గుర్తు చేశారు. జ్యోతిరావు పూలే స్కూలుకు స్థలం అడిగితే వాటర్ బాడీస్ అని ఇవ్వడానికి వీల్లేదు అన్నారని మండిపడ్డారు. కొన్ని గ్రామాల్లో ఒక సెంటు పేదలకు ఇచ్చి, మూడు సెంట్లలో వైసీపీ నాయకులు ఇళ్లు కట్టుకున్నారని మండిపడ్డారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన అసెంబ్లీలో కోరారు.అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వైసీపీ నాయకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో మార్కాపురం పట్టణానికి 8 కిలోమీటర్లు దూరంలో ఒక లే అవుట్, 10 కిలో మీటర్లు దూరంలో మరో లేఅవుట్ వేశారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని విమర్శించారు. వైసీపీ ఇచ్చిన ఇళ్లలో స్కామ్‌లు, అవినీతి తప్ప ఏమి లేదని విమర్శించారు. వైసీపీ నాయకులు ఆ ఇళ్లను, స్థలాలను బ్లాక్‌లో అమ్ముకున్నారని ఆరోపించారు. సత్తెనపల్లిలో నివాసయోగ్యం కాని చోట సెంటు భూమి ఇచ్చారని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. అక్కడి వారి వద్ద నిరుపయోగంగా ఉన్న భూమి తీసుకొని వేరే చోట ఇస్తారా.. అని నిలదీశారు. వైసీపీ పేదలకు ఇచ్చిన భూముల్లో రాళ్లు, రప్పలు ఉన్నాయని ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మండిపడ్డారు. అవేవి చూడకుండా.. గత నాయకులు వారి స్వలాభం కోసం రిజిస్ట్రేషన్‌లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిని కఠినంగా శిక్షించి బాధితులకు ప్రత్యమ్నాయ స్థలాలు చూపాలని ఆమె కోరారు.ఎమ్మెల్యేల వాదనలు విన్న.. మంత్రి కొలను పార్థసారథి సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్లను గత ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొన్నారు. కొన్ని చోట్ల 25 కిలోమీటర్లు దూరంలో కూడా గత వైసీపీ ప్రభుత్వం ఇళ్లను ఇచ్చిందని ఆరోపించారు. త్వరలోనే లబ్ధిదారులతో మాట్లాడి వారి ఇష్టపూర్వకంగా ఆస్థలాలకు ప్రత్యమ్నాయం చూపాలని భావిస్తున్నామని మంత్రి పార్థసారథి వివరించారు.

# ఆ దోపిడీని రికవరీ చేయాలన్న సోమిరెడ్డి



**అమరావతి, సెప్టెంబర్ 27:** శాసనసభలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో అక్రమ తవ్వకాలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సభలో ప్రశ్నించారు. గత అసెంబ్లీలో కూడా ఈ అంశంపై మాట్లాడానని.. దోపిడీ చేసిన వారిలో కొందరు అరెస్ట్ అయ్యారని తెలిపారు. తానే ఆధారాలను అందజేసినట్లు చెప్పారు. డిసెంబర్ 7, 2023లో హైకోర్టు నుంచి డైరెక్షన్ తెచ్చారని.. వారికి రెన్యూవల్ ప్రాసెస్ చేయండి, ఇల్లీగల్ మైనింగ్‌పై చర్య తీసుకోండి అని అన్నారని గుర్తుచేశారు. డిసెంబర్ 16న తాను నిరాహార దీక్షకు కూర్చోవడంతో 17న తనపై హిజ్రాలను పంపి దీక్షను భగ్నం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాని కార్యాలయానికి కూడా జీపీఎస్ లోకేషన్లు, ఎవిడెన్స్‌లు పంపించామని వెల్లడించారు. డిసెంబర్ 21న ప్రధాని ఆఫీసుకు వెళితే జనవరి 1న క్లియర్‌గా ఏపీ సెక్రటేరియట్‌కు పంపారని.. కేంద్రం ఎంటర్ అయ్యాక ఇల్లీగల్ మైనింగ్ ఆపారని చెప్పుకొచ్చారు. అయితే వందల కోట్లు జరిగిన నాటి దోపిడీని రికవరీ చేయాల్సిన అవసరం ఈ ప్రభుత్వంపై ఉందన్నారు. అక్రమ మైనింగ్ చేసిన వారికి విక్రమ పురి యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసులు కూడా 13 ఏళ్లు అయిపోయిందని. ఈ కేసులో రికవరీ చేయాలని కోరారు. రుస్తుం మైన్స్ వారికి రెన్యూవల్ చేయాలని వారిని ఆదుకోవాలని.. ఎందుకంటే ఆయన ఈ విషయంలో బాధుతుడని ఎమ్మెల్యే సోమిరెడ్డి చెప్పుకొచ్చారు.ఇనుమును దోచేశారు: కాల్వ శ్రీనివాసులుమాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాయదుర్గం నియోజకవర్గంలో ఓబులాపురం మైనింగ్ కంపెనీ పెద్ద ఎత్తున ఇనుప ఖనిజం నిల్వ చేసిందన్నారు. పెద్ద ఎత్తున వైసీపీకి చెందిన నాయకులు ఈ ఇనుప ఖనిజాన్ని తరలించారని వార్తలు వచ్చాయని అన్నారు. 2019-24 మధ్య లక్ష మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని అక్రమంగా తరలించారని ఆరోపించారు. దాని విలువ రూ.30 కోట్లు ఉంటుందన్నారు. సీబీఐ సీజ్ చేసిన ఇనుమును దోచేశారని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ మధ్య కాలంలో రెండు సార్లు సీబీఐ సీజ్ చేసిన యంత్రాలు ఎత్తుకెళ్లాలని చూశారన్నారు. అతను గతంలో ఓఎంసీకి వాహనాలు సరఫరా చేసిన వ్యక్తి అని ఈ ప్రభుత్వం కూడా నిర్ధారించిందని తెలిపారు. ఈ దోపిడీదారులను శిక్షించాలని కోరుతున్నా మని. తమ ప్రాంతంలో ఈ దొంగలను పట్టించి జైలులో పెడతామని చెప్పామని.. కాబట్టి ప్రభుత్వ ప్రతిష్టను కాపాడాలని మంత్రిని కోరుతున్నామన్నారు కాల్వ శ్రీనివాసులు.ఇనుము మాయంపై విచారణ: మంత్రి కొల్లు రవీంద్రదీనిపై మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ.. క్వార్ట్జ్‌ను కేంద్రం మేజర్ మినరల్ జాబితాలో చేర్చాక దాని అక్రమ తవ్వకం పెరిగిందని.. దీనికి సంబంధిచి విచారణ చేసి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ సహా పలువురిని అరెస్టు చేయడం కూడా జరిగిందని తెలిపారు. ఇంకా ఈ కేసులు ముగ్గురిని అరెస్టు చేయాల్సి ఉందని అన్నారు. వీరు సుమారు 250 కోట్ల రూపాయల మేర క్వార్ట్జ్ తవ్వేశారని తేలిందన్నారు. ఈ విషయంపై వివరాలు తీసుకుని రికవరీ చేయడానికి కూడా అధికారులకు చట్టపరంగా ఆదేశాలు ఇస్తామని చెప్పారు. ఓబుళాపురం మైనింగ్ విషయంలో సీబీఐ సీజ్ చేసిన ఖనిజాన్ని మాయం చేసిన ఆరోపణలపైనా విచారణ చేయించి చర్యలకు ఆదేశాలు ఇస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15వేలు




ఏపీలో ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించేందుకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఆటోడ్రైవర్లకు ఏటా రూ.15వేలు ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా ఒక ప్రకటన చేశారు. ఆటో డ్రైవర్ల కోసం అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ సేవలో' పేరుతో ఒక పథకాన్ని తీసుకొస్తున్నామని ప్రకటించారు. దసరా సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించే పథకాన్ని ప్రారంభిస్తామని గతంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు.కాగా, ఈ పథకాన్ని నాలుగో తేదీ నుంచి ప్రారంభించబోతున్నామని తాజాగా అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అక్టోబర్ 4వ తేదీన 'ఆటో డ్రైవర్ల సేవలో' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 7, 2023లో హైకోర్టు నుంచి డైరెక్షన్ తెచ్చారని.. వారికి రెన్యూ వల్ ప్రాసెస్ చేయండి, ఇల్లీగల్ మైనింగ్‌పై చర్య తీసుకోండి అని అన్నారని గుర్తుచేశారు. డిసెంబర్ 16న తాను నిరాహార దీక్షకు కూర్చోవడంతో 17న తనపై హిజ్రాలను పంపి దీక్షను భగ్నం చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధాని కార్యాలయానికి కూడా జీపీఎస్ లోకేషన్లు, ఎవిడెన్స్‌లు పంపించామని వెల్లడించారుచాలా ఆలోచించి ఈ పేరు పెట్టామని చెప్పారు. ఈ పథకం కింద ప్రతి ఏడాది రూ.15వేలు అందజేస్తామని ప్రకటించారు. ఈ పథకం కింద 2,90,234 మందిని అర్హులుగా గుర్తించామని తెలిపారు. సొంత ఆటో రిక్షా, మోటర్ క్యాబ్ మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఈ ఆర్థికసాయం వర్తిస్తుందని పేర్కొన్నారు. ఏదైనా కారణాలతో ఎవరినైనా లబ్ధిదారుల జాబితాలో చేర్చకపోతే.. వారి సమస్యలను పరిష్కరించి లబ్ధిదారుల జాబితాలో పేరు చేస్తామని తెలిపారు. ఈ పథకంఓ కోసం రూ.435 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

# మూసీ విశ్వరూపం!



ఈ నగరానికి ఏమయ్యింది...ఎందుకిలా వణుకుతోంది. హైదరాబాద్ పరిస్థితి ఇంత దారుణంగా తయారు కావడానికి కారణం ఎవరు. మూసీ ఉప్పొంగడంతో కాలనీలు అన్నీ నీట మునిగాయి. మూసీ పరివాహకం ఉప్పొంగి ప్రవహిస్తోంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ వద్ద మూసీ ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. మూసీలో నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి భారీగా వరద చేరింది. బస్టాండ్ పరిసర ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఇక్కడి నుంచి బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం కురిసిన వర్షానికి ముసారాంబాగ్, చాదర్‌ఘాట్ వంతెనలపై నుంచి మూసీ ఉప్పొంగి ప్రవహిస్తోంది. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇకపోతే నిరంతరాయంగా మూసీ ప్రవహిస్తే హైదరాబాద్‌కు కళ వస్తుంది. నగరం మధ్యలో నది ప్రవహిస్తే ఎంత సుందరంగా ఉంటుందో ఇప్పుడు కళ్లకు కనిపిస్తోంది. వరుసగా కొన్నిరోజుల నుంచి కురుస్తున్న వానల కారణంగా మూసీ ఉప్పొంగుతోంది. ఇప్పుడే హైడ్రా ఎందుకన్న చర్చ జరగాలి. మూసీ ప్రక్షాళన ఎందుకన్న చర్చ జరగాలి.ఎక్కడిక్కడ ఆక్రమణల కారణంగా హైదరాబాద్‌లో నాలాలు ఉప్పొంగు తున్నాయి. హైదరాబాద్ రోడ్లు వాగులను తలపిస్తున్నాయి. ఇప్పుడు మూసీ ఉధృతితో చుట్టుపక్కల ఆక్రమణలు కొట్టుకు పోయాయి. హైడ్రా దాడులతో అనేక మంచి పనులు జరిగాయి. ఆక్రమణల చెరవీడుతోంది. బతుకమ్మకుంట కొంతయినా కళ సంతరించుకుంది. నాలాలపై ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాల్సి ఉంది. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలుగా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది ఎలా ఉండేదో తాజా వరదలతో స్పష్టంగా తెలుస్తోంది. మూసీ ప్రవాహంతో అందులో ఉన్న వారు బయటకు రాక తప్పలేదు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం...పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస్ రాజకీయ లబ్ధి పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్‌రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి వరదలు వస్తే ఏమిటో ఇప్పుడు తెలిసి వస్తోంది. విపక్షాలు రాజకీయం చేయకుండా మూసీ ప్రవాహాలను చూడాలి. మూసారాం బాగ్ బ్రిడ్జి మూసేసారు. చాదర్‌ఘాట్ బ్రిడ్జి మూసేసారు. మూసీ ఉప్పొంగడంతో పలుచోట్ల రాకపోకలునిలిచి పోయాయి. అందుకే హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. ఐదేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. ఇప్పుడు అంతకుమించి వర్షం పడింది. మూసీ గర్జిస్తోంది. హైదరాబాద్ అంతటా రోడ్లు వాగుల్లా మారుతున్నాయి. గతేడాది వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవా లని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నా యం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటు ందని భావిస్తున్నారు. ఈ వరదలతో అయినా మూసీ ఆక్రమణ దారులు కళ్లు తెరవాలి.

# వంటింట్లో నూనెల మంట

## పెరిగిన వంటనూనెల ధరలు

## అంతగా కనిపించని జిఎస్టీ ప్రభావం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్27:** పండుగ సీజన్‌లో వంటనూనెలు మంటపెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. జిఎస్టీ తగ్గి ధరలు దిగివస్తాయనుకుంటున్న వేళ వంటనూనెలు మంటపుట్టిస్తున్నాయి. దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 172 రూపాయలకు చేరింది. జిఎసటీ రేట్లు తగ్గించిన సమయంలో దిగిరావాల్సిన నూనెలు మండుతున్నాయి. ఈ మధ్య కాలంలో 142 వరకు ఉన్న సన్‌ఫ్లవర్ ధర ఏకంగా 30 రూపాయలు పెరిగింది. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.230 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి. దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్నిపెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడింది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.



# బంగారం ఆల్ టైమ్ రికార్డు..

# తులం రూ.1,18,900

పది గ్రాముల పసిడి ధర రూ.1,18,900 ఒక్క రోజే రూ.2,700 పెరిగిన రేటు కిలో వెండి రూ.3,220 పెరిగి రూ.1,39,600కి చేరిక న్యూఢిల్లీ : బంగారం, వెండి ధరలు రోజు రోజుకీ పరుగులు పెడుతూనే ఉ న్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో మం గళవారం 10 గ్రాముల పసిడి ధర ఏకంగా రూ.2700 పెరిగి రూ. 1,18,900కు చేరుకుంది. సురక్షితమైన ఆస్తిగా ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరగడం, అమెరికా హెచ్1బి వీసా పెంపు నేపథ్యంలో రూపాయి విలువ భారీగా పడిపోవ డం వంటివి బంగారం ధర పెరుగుదలకు కారణవుతున్నాయి. ఆల్ ఇండి యా సరఫ అసోసియేషన్ ప్రకారం, క్రితం రోజు 99.9 శాతం స్వచ్ఛత బంగారం ధర రూ.1,16,200 (10 గ్రాములు) వద్ద ముగిసింది. స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత పసిడి రికార్డు స్థాయిలో రూ. 1,18,300 (10 గ్రాములు)కు చేరింది.ఇది సోమవారం రూ.1,15,650 ధరతో పోలిస్తే రూ.2,650 వద్ద ముగిసింది. ట్రేడర్ల ప్రకారం, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ గణనీయంగా పడిపోయింది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 10 గ్రాముల బంగారం ధర దాదాపు రూ.39,950 (50.60 శాతం) పెరిగింది. 2024 డిసెంబర్ 31న పసిడి ధర రూ.78,950 వద్ద ఉంది. ఇక వెండి కూడా బంగారం బాటలోనే పయనిస్తోంది. మంగళవారం కిలో వెండి ధర రూ.3,220 పెరిగి రూ.1,39,600 కు చేరుకుంది. సోమవారం రోజు ఇది

# ఐక్యరాజ్యసమితిలో మరోమారు పాక్ ప్రేలాపనలు



## సింధూ జలాల కట్టడి అంతర్జాతీయ ఉల్లంఘనగా వెల్లడి

## గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్27:** ఐక్యరాజ్యసమితి వేదికగా దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ లో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంగిస్తూ.. ఈ ఏడాది ప్రారంభంలో భారత్ నుంచి ప్రేరేపిత దాడిని ఎదుర్కొన్నామంటూ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపి వేయడంపై ప్రస్తావించారు. తమ సైన్యం అద్భుతమైన నైపుణ్యం, ధైర్యం, చతురతతో భారత్ దాడిని తిప్పికొట్టాయంటూ చెప్పుకొచ్చారు. భారత్ సింధు జలాల ఒప్పందం నిలిపివేయడాన్ని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ఆయన వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతోందని పేర్కొంది. పాక్ ప్రధాని వ్యాఖ్యలపై భారత దౌత్యవేత్త పేటల్ గ్లహోత్ స్పందిస్తూ.. తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాక్.. అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గుపడదు. అయితే, ఏ స్థాయిలోనూ వాస్తవాలను వారి అబద్ధాలు దాచలేవు. ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంలో మునిగిపోయింది. ఉగ్రవాదంపై యుద్ధంలో భాగస్వామిగా నటిస్తూనే.. ఒక దశాబ్దం పాటూ ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించింది' అంటూ వ్యాఖ్యానించారు. పాక్ ప్రాయోజిత ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ జమ్ము కశ్మీర్‌లో ఊచకోతకు పాల్పడింది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. మే 10న యుద్ధం ముగించాలంటూ పాక్ సైన్యమే భారత్‌ను వేడుకుంది. కానీ వాళ్లు (పాక్‌ను ఉద్దేశిస్తూ) మేము యుద్ధంలో గెలిచాము అంటూ, శాంతిని నెలకొల్పామంటూ చెప్పుకుంటు-న్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన రన్‌వేలు, హ్యాంగర్లను పాక్ విజయంగా భావిస్తే.. దాయాది దేశం దాన్ని ఆస్వాదించొచ్చు. భారత్‌లోని అమాయక పౌరులపై జరిగిన దాడికి పాక్ బాధ్యత వహించాలి. పాక్ నిజంగా శాంతిని కోరుకుంటే.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ఆపి భారత్ కోరుకున్న ఉగ్రవాదులను అప్పగించాలి. అణు బెదిరింపులతో ఉగ్రవాదాన్ని ఎగదోయడాన్ని భారత్ ఎప్పటికీ సహించదు. అలాంటి వాటికి తలొగ్గదు' అని పేటల్ గ్లహోత్ స్పష్టం చేశారు. అంతకుముందు ఐరాసలో పాక్ ప్రధాని మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరేందుకు ట్రంప్ సాహసోపేత చొరవ ప్రశంసనీయమన్నారు. ట్రంప్ చర్యలు, నిర్ణయాలతో దక్షిణాసియాలో పెద్ద ముప్పు తప్పిందని వ్యాఖ్యానించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు వివాదాల ముగింపునకు ట్రంప్ నిజాయితీగా కృషి చేస్తున్నారంటూ చెప్పుకొచ్చారు. ఆయన ప్రపంచంలో శాంతి ఉండాలని కోరుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు. ఆయన జోక్యం చేసుకోకపోయి ఉంటే భారత్-పాక్‌ల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరిగేదంటూ చెప్పుకొచ్చారు. దక్షిణాసియాలో శాంతి స్థాపనకు ట్రంప్ చేసిన విశేష కృషికి గాను పాక్.. ఆయన పేరును నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేసినట్లు- పాక్ ప్రధాని చెప్పారు. అనంతరం సింధు జలాలు, కశ్మీర్ అంశంపై షరీఫ్ మాట్లాడుతూ.. సింధు నదీ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా రద్దు చేసిందని వ్యాఖ్యానించారు. 'సింధు నది జలాల విషయంలో భారత్ తీసుకున్న చర్యలు అంతర్జాతీయ చట్టాల్ని ఉల్లంఘిస్తున్నాయి.

# లడఖ్‌లో అల్లర్లను రెచ్చగొట్టిన సోనమ్ వాంగ్ చుక్‌కు పాక్‌తో సంబంధాలు



కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్ కు ప్రత్యేక రాష్ట్ర హోదా కోరుతూ నిరాహారదీక్ష చేసిన సోనమ్ వాంగ్ చుక్ కు పాకిస్తాన్ తో సంబంధాలు ఉన్నాయని డిజీపీ ఎస్ డి సింగ్ జమ్వాల్ శనివారం నాడు పేర్కొన్నారు. పొరుగు దేశాలలో అతడి పర్యటనల విషయంలోనూ ఆందోళన ఉన్నట్లు తెలిపారు. నేషనల్ సెక్యూరిటీ చట్టం (నాసా) కింద శుక్రవారం వాంగ్ చుక్ ను అరెస్ట్ చేసి రాజస్థాన్ లోని జోధ్ పూర్ సెంట్రల్ జైలుకు తరలించారని అధికార వర్గాలు తెలిపాయి. వాంగ్ చుక్ తో సంబంధం కలిగాడని భావిస్తన్న పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ అధికారిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు డిజీపీ తెలిపారు.ఈ మధ్య తరచు లడఖ్ కు వస్తున్న పాక్ కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారి మళ్లీ వచ్చినట్లు తెలిసి అరెస్ట్ చేశారు. అతడి కదలికల రికార్డును పోలీసుల వద్ద ఉంది.అరబ్ స్పింగ్, - అరబ్ ప్రపంచంలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు, నేపాల్ జనరల్ జెడ్ నిరసనలను వివరిస్తూ, వాంగ్ చుక్ చేసిన ప్రసంగాలతో అల్లర్లు జరిగాయని పోలీసులు తెలిపారు. నిరసనకారులు లేహ్ లో బీజేపీ ఆఫీసు, పలు వాహనాలను తగులపెట్టారని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆరోపించింది.

# ఐ లవ్ మహమ్మద్ ఆందోళనలు




**రాయ్‌బరేలీ:** ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో ఐ లవ్ మహమ్మద్ ఆందోళనకు పిలుపునిచ్చిన స్థానిక ముస్లిం పూజారి, ఇత్తెహద్ ఇ మిల్లత్ కౌన్సిల్ చీఫ్ తౌకీర్ రాజాను అరెస్టు చేశారు. శనివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఐ లవ్ మహమ్మద్ క్యాంపేన్‌కు మద్దతు ఇచ్చేవాళ్లు భారీ సంఖ్యలో హాజరుకావాలని తౌకీర్ రాజా పిలుపునిచ్చారు. దీంతో శుక్రవారం ప్రార్థనల తర్వాత భారీగా ఆయన ఇంటి ముందు జనం గుమ్మిగూడారు. ప్రస్తుతం పోలీసులు ఆయన్ను విచారిస్తున్నారు. శుక్రవారం రాళ్లు రువ్విన స్థానికులపై పోలీసుల లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో పది మంది పోలీసులు గాయపడ్డారు. రాజా ఇంటి ముందు ప్లకార్డులతో జనం భారీగా గుమ్మికూడి నినాదాలు చేశారు. దానికి సంబంధించిన వీడియోను రిలీజ్ చేశారు. బరేలీ ఘటనతో లింకున్న 8 మందిని అరెస్టు చేశారు. 50 మందిని కస్టడీలోకి తీసుకున్నారు. గుర్తు తెలియని 1700 మందిపై కేసు ఫైల్ చేశారు. ఐ లవ్ మహమ్మద్ ప్రచారం దేశవ్యాప్తంగా వ్యాపించింది. గుజరాత్‌లోని గాంధీనగర్ జిల్లాలో ముస్లింలు కొన్ని షాపులు, వాహనాలను ధ్వంసం చేశారు. కర్నాటకలోని దేవనగిరిలో కూడా ఐ లవ్ మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. దీంతో అక్కడ రెండు గ్రూపుల మధ్య రాళ్లు రువ్వే సంఘటనలు జరిగాయి. యూపీలోని ఉన్నావో, మహారాజ్‌ఘంజ్, లక్నో, కౌషాంబిలో కూడా అల్లర్లు చోటుచేసుకున్నాయి. ఈద్ మిలాద్ ఉన్న నబి సందర్భంగా సెప్టెంబర్ 4వ తేదీన యూపీలోని కాన్పూర్‌లో ర్యాలీ సమయంలో ఐ లవ్ మహమ్మద్ పోస్టర్ వెలిసింది. ర్యాలీ రూట్లో ఉన్న ఓ టెంటుకు ఐ లవ్ మహమ్మద్ పోస్టర్ వేశారు. హిందువుల పండుగల చేసుకుంటున్న ప్రదేశంలో కావాలనే ముస్లింలు ఆ పోస్టర్‌ను పెట్టినట్లు హిందూ గ్రూపులు ఆరోపించాయి. దీంతో రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొన్నది. తమ పోస్టర్లను చింపేసినట్లు హిందువులు ఆరోపించారు. అయితే మహమ్మద్ ప్రవక్త పట్ల తమ ప్రేమను వ్యక్తం చేస్తుంటే మమ్ముల్ని టార్గెట్ చేస్తున్నారని ముస్లింలు పేర్కొన్నారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో ఐ లవ్ మహమ్మద్ ట్రెండింగ్ అయ్యింది. వారణాసిలో ఐ లవ్ మహమ్మద్‌కు వ్యతిరేకంగా పోస్టర్లు వేశారు. ఐ లవ్ మహదేవ్ అని ప్లకార్డులు పెట్టారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం పెద్దఎత్తున కొత్వాలి ఏరియాలోని మసీదు వెలుపల జనం గుమిగూడారు. 'ఐ లవ్ మహమ్మద్' పోస్టర్లు పట్టుకుని పోలీసులతో ఘర్షణకు దిగారు. రజా ప్రతిపాదించిన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించడం, చివరి నిమిషంలో ప్రదర్శన నిలిచిపోవడంతో ఆ గుంపు రెచ్చిపోయినట్టు చెబుతున్నారు. జైలుకు రజాహింసాత్మక ఘటనల అనంతరం రజాతో సహా 8 మందిని జైలుకు పంపినట్టు పోలీసులు తెలిపారు. రాళ్లు రువ్వడంతో పాటు విధ్వంసానికి పాల్పడిన మొత్తం 39 మందిని పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలి నుంచి పిస్తోళ్లు, పెట్రోల్ బాటిల్స్, బాటన్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు బరేలీ ఎస్ఎస్?పీ అనురాగ్ ఆర్య తెలిపారు. గాయపడిన 22 మంది పోలీసులుశుక్రవారంనాడు జరిగిన హింసాత్మక దాడుల్లో 22 మంది పోలీసు సిబ్బంది గాయపడినట్టు ఎస్ఎస్‌పీ వివరించారు. వీరిలో పలువురు మారణాయుధాల కారణంగా గాయపడ్డారని, మెడికల్ పరీక్షలు జరుపుతున్నామని చెప్పారు. ఆందోళనకారులు కాల్పులు జరిపారనేది నిస్సందేహమన్నారు. 2500 మంది నుంచి 3000 మంది గుర్తుతెలియని వ్యక్తులు ఇందులో పాల్గొన్నారని, వారిని గుర్తించి పనిలో ఉన్నామని వివరించారు. నదీమ్ అనే వ్యక్తి ఫోన్ కాల్స్, వాట్సాప్‌తో పలువురితో కాంటాక్ట్ జరిపినట్టు తెలిసిందని, ప్రస్తుతం పరారీలో ఉన్న అతని కోసం గాలిస్తున్నామని చెప్పారు.

# అన్ని పార్టీలతో సఖ్యతగానే ఉన్నాం ఏ కూటమి నుంచీ ఆహ్వానం రాలేదు



**చెన్నై:** అన్ని పార్టీలతోనూ డీఎండీకే స్నేహపూర్వకంగానే మెలగుతోందని, అయినప్పటికీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పొత్తుపై చర్చించేందుకు ఇప్పటి వరకు ఏ కూటమి నుంచి కూడా తమకు ఆహ్వానం అందలేదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రేమలత అన్నారు. శనివారం కోయంబేడులోని పార్టీ కార్యాలయం వద్ద తన ప్రచార వాహనాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జనవరి 9న కడలూరులో పార్టీ మహానాడు జరుపనున్నామని, ఆ సభలోనే ఏ కూటమితో పొత్తుపెట్టుకుంటామనే విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తానన్నారు. నటుడు విజయ్ రాకతో రాష్ట్ర రాజకీయాల్లో తప్పకుండా మార్పు వస్తుందన్నారు. ఇటీవల సీఎం స్టాలిన్‌అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత తాను ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించానని, మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి కుటుంబ సభ్యులు, తమ కుటుంబ సభ్యుల మధ్య ఎన్నో యేళ్లుగా సన్నిహిత సంబంధాలున్నాయని, కెప్టెన్‌తో తన వివాహాన్ని జరిపింది కరుణానిధే అనే విషయం అందరికీ తెలిసిందేనని ఆమె చెప్పారు. విజయ్ సినిమాలలో రాణించినట్లు రాజకీయాల్లో రాణించడం సులువైన విషయం కాదని చెప్పారు.

# మా విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరు



**చెన్నై:** వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకే విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) ధీమా వ్యక్తం చేశారు. మాజీ సీఎం, ప్రతిపక్షనేత ఈపీఎస్ 'మక్కలై కాప్పోం-తమిళగతై మీడ్పోం' అనే నినాదంతో చేపట్టిన ప్రచారయాత్ర శుక్రవారం కరూర్ జిల్లాలోని అరవకురిచ్చి అసెంబ్లీ నియోజకవర్గం మీదుగా సాగింది. కరూర్ వేలుస్వామి మఠం జంక్షన్‌లో జరిగిన రోడ్‌షోలో ఈపీఎస్ మాట్లాడుతూ. తన ప్రచార సభకు పెద్దసంఖ్యలో హాజరైన ప్రజలను చూస్తుంటే అప్పుడే ఎన్నికల్లో గెలిచినంత ఆనందంగా ఉందన్నారు. ఈ సభ ప్రతిపక్షాలను తప్పకుండా వణికిస్తుందని, 2026లో జరగనున్న ఎన్నికల్లో అన్నాడీఎంకే నేతృత్వంలో ఏర్పడే కూటమి అధికార పీఠమెక్కుతుందని, దీనిని ఏ శక్తి అడ్డుకోలేదని ఆయన ధీమా వ్యక్తంచేశారు. నట చక్రవర్తి శివాజీ గణేశన్ కంటే అవినీతి మంత్రిగా న్యాయస్థానం చేత చివాట్లు తిన్న సెంథిల్‌బాలాజీ బాగా నటిస్తారని, ఆయన ఎన్నికల సమయంలో ఓటర్లకు నగదు, నగలు పంపిణీ చేసి గెలవడం అలవాటుగా మార్చుకున్నారని విమర్శించారు. కొత్త పథకాల పేరుతో డీఎంకే పాలకులు ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని, కరూర్‌లో తాజాగా డిప్యూటీ సీఎం ఉదయనిధి ప్రారంభించిన బస్‌స్టేషన్ నిర్మాణంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, దీంతో పాటు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై అన్నాడీఎంకే అధికారంలోకి వచ్చాక చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈపీఎస్ హెచ్చరించారు.

# టెరిటోరియల్ కౌన్సిల్ ఎన్నికల్లో బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ క్లీన్ స్వీప్



**గౌహతి:** అస్సాంలో జరిగిన బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ (బీటీసీ) ఎన్నికల్లో హగ్రామా మొహిలరీ నేతృత్వంలోని బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్) క్లీన్ స్వీప్ చేసింది. 40 స్థానాలకు గాను 28 సీట్లు గెలుచుకున్నది. గత కౌన్సిల్‌లో కూటమి భాగస్వాములైన యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (యూపీపీఎల్) ఏడు, బీజేపీ ఐదు స్థానాల్లో విజయం సాధించాయి. అయితే గతంలో గెలిచిన 12, 9 స్థానాల కంటే ఈసారి తక్కువ సీట్లతో సరిపెట్టుకున్నాయి. గాయకుడు జుబీన్ గార్గ్ మరణం కారణంగా ఎన్నికలకు మూడు రోజుల ముందు ప్రచారాన్ని రద్దు చేయడం బీజేపీకి ఎదురుదెబ్బ తగిలింది. కాగా, కోక్రాఝర్, చిరాంగ్, బక్సా, ఉదల్గురి, తముల్పూర్ అనే ఐదు జిల్లాలతో కూడిన 40 మంది సభ్యులున్న బోడోలాండ్ టెరిటోరియల్ కౌన్సిల్ (బీటీసీ)కు సెప్టెంబర్ 22న ఎన్నికలు జరిగాయి. బీపీఎఫ్ చీఫ్ మొహిలరీ, దేబర్‌గావ్ నియోజకవర్గం నుంచి గెలిచారు. అయితే యూపీపీఎల్‌లో చేరిన మాజీ సహచరుడు ఖంపా బోర్గోయరీ చేతిలో చిరాంగ్‌ద్వార్ స్థానాన్ని కోల్పోయారు. గోయిమారి స్థానంలో బీటీసీ చీఫ్ ప్రమోద్ బోరో గెలిచారు. బీపీఎఫ్‌కు చెందిన ప్రకాష్ బసుమతరి చేతిలో డోట్మాలో ఓడిపోయారు. బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్ (బీటీఆర్) తదుపరి కౌన్సిల్‌ను ఎన్డీయే ఏర్పాటు చేస్తుందని అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ తెలిపారు. మరోవైపు 2020 జనవరి 27న ఢిల్లీలో జరిగిన బోడో ఒప్పందంపై సంతకం తర్వాత ఇది రెండవ కౌన్సిల్ ఎన్నికలు. 2020 ఎన్నికల్లో 17 సీట్లతో ఏకైక అతిపెద్ద పార్టీగా బీపీఎఫ్ అవతరించింది. అయితే 12 స్థానాల్లో గెలిచిన యూపీపీల్, 9 స్థానాల్లో రాణించిన బీజేపీ, ఒక్క సీటులో గెలిచిన గణ సురక్ష పార్టీ (జీఎస్పీ)తో కలిసి కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది. అంతకు ముందు మూడేళ్లు వరుసగా కౌన్సిల్‌కు నేతృత్వం వహించిన బీపీఎఫ్ కూడా ఎన్డీయే కూటమిలో చేరింది. 2020 ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక స్థానాన్ని మాత్రమే గెలుచుకున్నది. ఆ పార్టీ నుంచి ఎన్నికైన సభ్యుడు ఆ తరువాత బీజేపీలో చేరాడు. ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరూ గెలువలేదు.

# ఆర్‌ఎస్‌ఎస్‌కు నేటితో వందేళ్లు దేశవ్యాప్తంగా సంబరాలు



**నాగపూర్ :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ఏర్పాటు చేసి నేటికి వందేళ్లు అయ్యింది. డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవర్ ఈ సంస్థను ప్రారంభించారు. ఆయనతో పాటు మరో 17 మంది దీనిలో భాగస్వామ్యులయ్యారు. సెప్టెంబర్ 27, 1925 విజయదశమి రోజున ఆర్‌ఎస్‌ఎస్‌ను స్టార్ట్ చేశారు. వందేళ్ల సందర్భంగా ఏడాది పాటు సంబరాలు నిర్వహించనున్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు దేశవ్యాప్తంగా 83 వేల శాఖలు ఉన్నాయి. లక్షల సంఖ్యలో వాలంటీర్లు ఉన్నారు. హిందువుల్లో ఐక్యత, ...షణ, క్యారెక్టర్ నిర్మాణం ఉద్దేశంతో హెడ్గేవర్ ఆ సంస్థను ప్రారంభించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పేరును ఓటింగ్ ద్వారా 1926లో ఫైనలైజ్ చేశారు. జరిపాపట్కా మండల్, భారతోదారక్ మండల్ పేర్ల కోసం ఓటింగ్ జరిగింది. నాగపూర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాల యం ఉన్నది. ఆ తర్వాత వార్డ్‌లో తొలి శాఖను ప్రారంభించారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరించింది.

# సోనమ్ వాంగ్‌చుక్‌కు పాక్ అధికారితో సంబంధాలు



**లద్దాఖ్ :** లద్దాఖ్ లో హింసను రెచ్చగొట్టారన్న ఆరోపణలతో వాతావరణ పరిరక్షణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు నిన్న అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఏ) కింద అరెస్టు చేసి జోధ్‌పూర్ సెంట్రల్ జైలుకు తరలించారు. ఆయన అరెస్ట్ నేపథ్యంలో తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. వాంగ్‌చుక్‌కు దాయాది దేశం పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు పాక్‌తోపాటూ మన పొరుగు దేశం బంగ్లాదేశ్‌ను కూడా ఆయన సందర్శించినట్లు లద్దాఖ్ డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ తెలిపారు. లేహ్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ.. పాక్‌కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారిఒకరితో వాంగ్‌చుక్‌కు సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. అతడితో వాంగ్‌చుక్‌కు సంబంధాలు ఉన్నట్లు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని వివరించారు. అంతేకాదు పాక్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి వాంగ్‌చుక్ హాజరైనట్లు కూడా తేలింది. అతను బంగ్లాదేశ్‌ను కూడా సందర్శించినట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ విషయాలపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని డీజీపీ వెల్లడించారు. సోనమ్ వాంగ్‌చుక్‌కు రెచ్చగొట్టే చరిత్ర ఉందని.. ఎఫ్‌సీఆర్ఏ నిధుల ఉల్లంఘనకు సంబంధించి కూడా దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. లద్దాఖ్‌కు రాష్ట్ర హోదా కల్పించాలంటూ వాంగ్‌చుక్ నాయకత్వంలో నిరాహార దీక్ష చేస్తున్న 15 మందిలో ఇద్దరు వ్యక్తుల ఆరోగ్యం క్షీణించడంతో వారిని సెప్టెంబర్ 10న దవాఖానకు తరలించిన దరిమిలా ఎల్ఏబీ యువజన విభాగం బంద్‌కి పిలుపు ఇచ్చింది. మంగళవారం తన 15 రోజుల దీక్షను విరమించిన వాంగ్‌చుక్ హింసకు పాల్పడవద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అయితే ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో పోలీసులు లాఠీలకు పనిచెప్పాల్సి వచ్చింది. ఆ తర్వాత లెహ్‌లో బీజేపీ కార్యాలయానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు దాని ఎదుట నిలిపి ఉన్న భద్రతా సిబ్బంది వాహనాన్ని దగ్ధం చేశారు. ఈ అల్లర్లకు వాంగ్‌చుక్‌కే కారణమని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు

# మావోల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ధ్వంసం



**మెట్టగూడ, సెప్టెంబర్ 27:** ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా మెట్టగూడా అటవీ ప్రాంతంలో ఉన్న మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని భద్రతా దళలు ఇవాళ ధ్వంసం చేశాయి. ఫ్యాక్టరీ నుండి భారీ ఎత్తున విస్ఫోటక పదార్థాలు, యంత్రాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆపరేషన్ కొనసాగుతున్న సమయంలో మావోయిస్టులు పెద్ద లాంచర్ తయారీలో నిమగ్నమై ఉన్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి. ఎస్పీ కిరణ్ చవాన్ నాయకత్వంలో భద్రతా బలగాలు భారీ ఆపరేషన్ నిర్వహించి ఈ మేరకు విజయం సాధించాయి. సుక్మా జిల్లా దళాలు, కోబ్రా 203 టీం సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్ క్యాంప్ మెట్టగూడ ప్రాంతంలో జరిగింది. భద్రతా సిబ్బంది పెద్ద ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలు, భారీ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో నిలువు మిల్లింగ్ యంత్రం, %దీ+హా% లాంచర్, షెల్లు, పైపులు ఉన్నాయి.

# వాంగ్‌చుక్‌కు పాక్‌తో సంబంధాలు లద్దాఖ్ హింసపై డీజీపీ ప్రకటన



**లెహ్:** కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాఖ్‌కు రాష్ట్రహోదా కల్పించాలనే డిమాండ్‌తో ఇటీవల నిరాహార దీక్ష జరిపిన పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కు పాకిస్థాన్‌తో సంబంధాలున్నాయని లద్దాఖ్ డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ శనివారంనాడు తెలిపారు. పొరుగుదేశాల్లో ఆయన జరిపిన పర్యటనలపై కూడా ఆందోళన వ్యక్తం చేశారు. లెహ్‌లో నిరసనలను రెచ్చగొట్టారంటూ వాంగ్‌చుక్‌ను జాతీయ భద్రతా చట్టంకింద శుక్రవారంనాడు అరెస్టు చేశారు. అనంతరం రాజస్థాన్‌లోని జోథ్‌పూర్ సెంట్రల్ జైలుకు ఆయనను తరలించారు. పట్టుబడిన పాక్ ఇంటెలిజెన్స్ అధికారిడిజీపీ జామ్వాల్ శనివారంనాడు లెహ్‌లో జరిపిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పాక్ ఇంటెలిజెన్స్ అధికారిని ఇటీవల పోలీసులు అరెస్టు చేసారని, అతను వాంగ్‌చుక్‌తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపుతూ వచ్చారని ఆరోపించారు. 'సరిహద్దుల వెంబడి సమాచారాన్ని పంపుతున్న పాక్ పీఐఓని ఇటీవల మేము అరెస్టు చేసాం. అందుకు సంబంధించిన రికార్డులు మా దగ్గర ఉన్నాయి. ఆయన (వాంగ్‌చుక్) పాకిస్థాన్‌లో జరిగిన డాన్ ఈవెంట్‌కు హాజరయ్యారు. బంగ్లాదేశ్‌లో కూడా పర్యటించారు. ఇవన్నీ అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. ప్రస్తుతం వీటన్నింటిపై విచారణ జరుపుతున్నాం' అని చెప్పారు. ఈనెల 24న లెహ్‌లో నిరసనల సందర్భంగా హింసను వాంగ్‌చుక్ రెచ్చగొట్టారని కూడా డీజీపీ ఆరోపించారు. ఆందోళనకారులు పలు వాహనాలకు, స్థానిక బీజేపీ కార్యాలయానికి నిప్పుపెట్టారు. పెద్దఎత్తున చెలరేగిన ఈ హింసాకాండలో నలుగురు మృతిచెందగా, సుమారు 80 మంది గాయపడ్డారు.

# పాలస్తీనాకు మద్దతు ఇవ్వడమంటే.యూదులను చంపడమే: నెతన్యహూ



**న్యూయార్క్:** ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యహూప్రసంగిస్తున్న సమయంలో కొన్ని దేశాల ప్రతినిధులు వాకౌట్ చేశారు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. కొన్ని దేశాల ప్రతినిధులు మాత్రం నెతన్యహూ మాట్లాడుతున్న సమయంలో లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. పాలస్తీనాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని వాదిస్తున్న పశ్చిమ దేశాలను నెతన్యహూ తప్పుపట్టారు. యూదులను ఊచకోత కోసేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. గాజాలో రెండేళ్లుగా దాడి చేస్తున్న ఇజ్రాయిల్‌ను ఆపేందుకు ప్రపంచ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా కూడా తన వంతు ప్రయత్నంగా దౌత్యపరమైన చర్చల ద్వారా ఇజ్రాయిల్ దూకుడు అడ్డుకునే ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నాలు ఫలించడం లేదు. ఫ్రాన్స్, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు చెందిన ప్రతినిధులు పాలస్తీనా హోదా ఇవ్వాలని వాదిస్తున్న పశ్చిమ దేశాలను నెతన్యహూ స్టేట్‌కు ఆమోదం తెలిపారని, హమాస్ నేరాలను చూసి కూడా వాళ్లు మద్దతు ఇచ్చారని నెతన్యహూ ఆరోపించారు. పాలస్తీనాకు మద్దుతు ఇవ్వడం అంటే యూదుల్ని చంపడమే అని ఆయన అన్నారు. ఇజ్రాయిల్ దాడుల వల్ల గాజ లో రెండేళ్ల నుంచి 65 వేల మంది మరణించినట్లు తెలుస్తోంది.

# అతి కష్టంగా విజయాన్ని అందుకున్న భారత్



ఆసియా కప్‌లో అత్యంత ఉత్కంఠగా జరిగిన సూపర్–4 మ్యాచ్‌లో భారత జట్టు చెమటోడ్చింది. అతి కష్టంగా విజయాన్ని అందుకోగా.. హ్యాట్రిక్ ఓటమితో శ్రీలంక స్వదేశం చేరింది. ఆసియా కప్‌లో ఫేవరేట్ జట్టుగా బరిలోకి దిగిన భారత్‌కు వరుస భారీ షాక్‌లు ఎదురవుతున్నాయి. ఆఖరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో పసికూన ఓమన్ చేతిలో ఓడిపోయే మ్యాచ్‌ను కాపాడుకుని టీమిండియా పరువు నిలబెట్టుకుంది. సూపర్ 4 లో శ్రీలంకతో పోరాడి విజయాన్ని అందుకుంది. ఆసియా కప్ ఫైనల్ ముంగిట ఇలా భారత్ విపత్కర పరిస్థితులు ఎదుర్కోవడం సవాల్‌గా మారింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఫైనల్‌లో ఎలా ఆడుతుందోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దుబాయ్‌లో జరుగుతున్న ఆసియా కప్‌లో భాగంగా సూపర్ 4లో శనివారం భారత్, శ్రీలంక బరిలోకి దిగాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ మరోసారి అర్ధ సెంచరీతో చెలరేగి ఆడాడు. 31 బంతుల్లో 61 పరుగులు చేయగా.. తెలంగాణ పోరడు తిలక్ వర్మ 34 బంతుల్లో 49 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. కొద్దిలో అర్ధ సెంచరీని కోల్పోయాడు. సీనియర్ ఆటగాడు సంజూ శామ్‌సన్ 39 స్కోర్‌తో పర్వాలేదనిపించగా.. మిగిలిన బ్యాటర్లు తలా కొన్ని పరుగులు చేశారు. చరీత్ హసలంక, దసూన్ శనక, మహీశ్ తీక్షణ ఒక్కో వికెట్ పడగొట్టారు.భారీ లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక అద్భుతంగా పోరాడింది. చివరి బంతి వరకు విజయం కోసం శ్రమించి స్కోర్‌ను సమం చేసింది. 20 ఓవర్లకు 5 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించింది. పాథుమ్ నిస్సాంక సెంచరీతో దుమ్మురేపాడు. భారత బౌలర్లను ఉతికి ఆరేశాడు. 58 బంతుల్లో 107 పరుగులు చేసి నిస్సాంక అనేక రికార్డులు నమోదు చేశాడు. అతడికి తోడుగా కుశాల్ పెరెరా 32 బంతుల్లో 58 పరుగులు తీసి గొప్ప సహకారం అందించాడు. శనక 22 పరుగులతో నాటౌట్‌గా నిలిచి స్కోర్‌ను సమం చేశాడు. భారత బౌలర్లు స్కోర్‌ను కాపాడడంలో విఫలమయ్యారు. హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఒక్కో వికెట్ తీశారు. స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్ నిర్వహించగా శ్రీలంక స్కోర్ తీయడంలో విఫలమైంది. అర్ష్‌దీప్ అద్భుతంగా బౌలింగ్ చేయడం బరిలోకి దిగిన శ్రీలంక ఒక్క పరుగే చేయగా.. ఒక వైడ్‌తో మొత్తం రెండు పరుగులు చేసింది. బ్యాట్ అందుకున్న సూర్య కుమార్ తొలి బంతికే మూడు పరుగులు తీయడంతో భారత్ విజయం సాధించింది. గెలవాల్సిన మ్యాచ్‌లో భారత్ ఇంతగా పోరాడడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పటికే ఫైనల్ ఆసియా కప్‌ను అందుకుంటుందని అందరూ భావిస్తుండగా పసికూన ఓమన్‌తోపాటు ఇప్పుడు శ్రీలంక నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవడంపై భారత జట్టు దృష్టి సారించాల్సి ఉంది. బౌలింగ్ దళం పటిష్టం కావాల్సి ఉంది. మరి రేపు జరగనున్న ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ ఎలా ఆడుతుందనేది ఉత్కంఠ నెలకొంది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో ఓడించిన భారత్ ఫైనల్‌లో కూడా అదే చేయాలని యావత్ భారతావని కోరుతోంది.

# శ్రీలంకతో మ్యాచ్‌ను ఫైనల్‌గానే భావించా...

**టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్**

ఆసియా కప్ 2025 ఫైనల్‌లో భారత్, పాకిస్థాన్‌ను ఢీకొట్టేందుకు సిద్ధమైంది. అయితే అంతకుముందు జరిగిన సూపర్–4 చివరి మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడింది. ఉత్కంఠగా సాగిన ఈ పోరు సూపర్ ఓవర్‌కు చేరగా భారత్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్‌కు సన్నాహకంగా భావించిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక నుంచి టీమ్ఇండియాకు గట్టి పోటీ ఎదురైంది. ఇప్పటివరకు ఈ టోర్నీలో పెద్దగా పోటీ లేకపోవడంతో శ్రీలంక దాదాపు గెలిచేలా కనిపించింది. అయితే చివర్లో అర్ష్‌దీప్ సింగ్ వేసిన సూపర్ ఓవర్ మ్యాజిక్‌తో భారత్ విజయాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన సహచరులపై ప్రశంసలు కురిపించడమే కాకుండా, ఫైనల్ సన్నద్ధతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌ను తాను ఫైనల్‌గానే భావించానని సూర్యకుమార్ యాదవ్ వెల్లడించాడు. “రెండో ఇన్నింగ్స్ సగం ముగిసిన తర్వాత మా ఆటగాళ్లు పుంజుకున్న తీరు అద్భుతం. దీన్ని సెమీఫైనల్‌గా ఆడాలని వారికి చెప్పా. అదే జోష్‌తో మ్యాచ్‌ను ముగించాం. బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభించాక మిడిల్ ఓవర్లలో తిలక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు” అని సూర్య ప్రశంసించాడు. బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన అర్ష్‌దీప్‌పై ప్రత్యేకంగా మాట్లాడాడు. “అర్ష్‌దీప్ సత్తా ఏంటో మనందరికీ తెలుసు. గత మూడేళ్లుగా అతడు టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఐపీఎల్‌లోనూ అదరగొట్టాడు. అతడికంటే మరెవరు సూపర్ ఓవర్‌ను ఇంత అద్భుతంగా వేయగలరు” అని ప్రశంసల వర్షం కురిపించాడు. శ్రీలంకతో మ్యాచ్ సందర్భంగా కొందరు ఆటగాళ్లు కండరాలు పట్టేయడంతో ఇబ్బందిపడినట్లు సూర్య వెల్లడించాడు. “వారు తప్పకుండా ఆదివారం నాటి ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధంగా ఉంటారని భావిస్తున్నా. శ్రీలంకతో ఎంత దూకుడుగా ఆడామో ఫైనల్‌లోనూ అదే దూకుడు ప్రదర్శిస్తాం. మా కుర్రాళ్ల నుంచి నేను కోరుకొనేది ఒక్కటే! వారి ప్రణాళికలను అనుకున్నట్లుగా అమలుచేయండి. స్పష్టతతో ఉండండి, నిర్భయంగా ఆడేయండి. ఫైనల్‌లో ఆడబోతున్నందుకు సంతోషంగా ఉంది” అని సూర్య విశ్వాసం వ్యక్తం చేశాడు.శ్రీలంక యువ ఆటగాడు దునిత్ వెల్లలాగేకు ఇటీవల పితృవియోగం కలిగింది. ఆసియా కప్‌లో ఆడుతున్నప్పుడే అతడి తండ్రి గుండెపోటుతో కన్నుమూశారు. అంత్యక్రియలకు వెళ్లి వచ్చిన దునిత్ వెంటనే జట్టుతో చేరాడు. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు బెంచ్‌కే పరిమితమయ్యాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా వెల్లలాగే వద్దకు వెళ్లి మాట్లాడి ఓదార్చాడు. సూర్య ఆడిన ఈ మాటలు, ఓదార్చే వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.దిలా ఉండగా ఆసియా కప్‌లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్ ఓవర్ మ్యాచ్‌లో భారత్ సత్తా చాటింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 202/5 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. అనంతరం మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లడంతో ఫలితం తేలింది. సూపర్ ఓవర్‌లో అర్ష్‌దీప్ 5 బంతుల్లో కేవలం 2 పరుగులే చేసి 2 వికెట్లు తీశాడు. ఆ తర్వాత భారత్ తరఫున బ్యాటింగ్ వచ్చిన కెప్టెన్ సూర్య కుమార్ తొలి బంతికే 3 పరుగులు చేయడంతో భారత్ విజయం సాధించింది.



# నేడు భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఫైనల్

- **జట్టు విజయానికి కీలకం కానున్న ముగ్గురు ఆటగాళ్ళు**

ఆసియా కప్ చివరి దశకు చేరుకుంది. భారత్, పాకిస్థాన్ మధ్య ఈ టోర్నీ ఫైనల్ మ్యాచ్ నేడు జరగనుంది. ఈ క్రమంలో ఈ ముగ్గురు ఆటగాళ్ల బాగా ఆడితేనే పాకిస్థాన్ పై జరిగే ఆసియా కప్ ఫైనల్ లో భారత్ గెలుస్తుందని చెబుతారు. ఆసియా కప్ 2025 సిరీస్ చివరి దశకు చేరుకుంది. సెప్టెంబర్ 9న ప్రారంభమైన ఆసియా కప్ నేటితో ముగుస్తుంది. భారత్, పాకిస్థాన్ జట్లు ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు జరిగిన లీగ్ మ్యాచ్‌ల్లో పాకిస్థాన్ జట్టును రెండుసార్లు టీమ్ఇండియా మట్టికరిపించింది. బంగ్లాదేశ్, శ్రీలంక టీమ్స్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించాయి. నేడు జరగనున్న ఫైనల్ మ్యాచ్ లో పాకిస్థాన్‌తో టీమ్ఇండియా తలపడనుంది. ఈ మ్యాచ్ నేటి రాత్రి 8 గంటలకు ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్‌లో భారత్, పాకిస్థాన్ రెండుసార్లు తలపడ్డాయి. రెండు సార్లు, భారతదేశం రెండవ స్థానంలో బ్యాటింగ్ చేసి ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా గెలిచింది. ఈ విషయంలో భారతదేశం వరుసగా మూడవ ఆదివారం పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈ సిరీస్‌లో పాకిస్తాన్ చాలా సాధారణ ప్రదర్శన కనబరిచినప్పటికీ, %%20 మ్యాచ్‌లలో ఏదైనా జరగవచ్చు కాబట్టి ఫైనల్‌పై అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆ విషయంలో భారత జట్టు గతంలో ఆడిన రెండు మ్యాచ్‌ల మాదిరిగా ఇది అంత సులభం కాదని చాలా మంది అంటున్నారు. అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా గాయపడినట్లు వార్తలు వస్తున్నందున , ఎవరు ఆడతారనేది పెద్ద ప్రశ్న. అలాంటప్పుడు, రేపటి ఫైనల్‌లో భారత జట్టు విజయానికి ఈ ముగ్గురు ఆటగాళ్ళు కీలకం అవుతారు. ఆ ముగ్గురు బాగా ఆడకపోతే, భారతదేశం ఓడిపోయే అవకాశాలు పెరుగుతాయి. ఓపెనింగ్ పొజిషన్‌లో ఆడుతున్న సంజూ శామ్‌సన్, ఈ సిరీస్‌లో నంబర్ 5 ఆటగాడిగా కొత్త స్థానంలో ఆడనున్నాడు. శ్రీలంకతో జరిగిన గత మ్యాచ్‌లో తన సాధారణ దూకుడు ఆటను ఆడిన తర్వాత అతని ఆత్మవిశ్వాసం పెరిగింది. భారత జట్టు మిడిల్ ఆర్డర్ పరుగులు చేస్తేనే పాకిస్థాన్‌పై పెద్ద స్కోరు సాధించగలదు. ఛేజింగ్‌తో పాటు, పాకిస్థాన్‌ను నియంత్రించగల లక్ష్యాన్ని నిర్దేశించడం మిడిల్ ఆర్డర్ డ్యూటీ కూడా. కాబట్టి, రేపటి మ్యాచ్‌లో సంజు సామ్సన్ పెద్ద పరుగులు సాధించాల్సి ఉంటుంది. కెప్టెన్ సూర్యకుమార్ గత కొన్ని సిరీస్‌లలో స్థిరంగా ఆటను కనబరచడం లేదు. సమస్య ఏమిటంటే అతను తనకు సాధారణంగా ఉండే షాట్లను కొట్టలేకపోయాడు. అసాధారణ ఆటగాడిగా పేరుగాంచిన సూర్యకుమార్ ప్రస్తుతానికి ఆ షాట్లను కొట్టడానికి ఇబ్బంది పడుతున్నట్లు చూడటం కష్టం. టాప్ ఆర్డర్‌లో అభిషేక్, శుభ్‌మాన్ విఫలమైతే పరుగులు సాధించాల్సి వస్తుంది. సూర్యకుమార్ కూడా నిరంతరం విఫలమైతే, అది పాకిస్థాన్‌కు అనుకూలంగా ఉంటుంది. మ్యాచ్‌లో బుమ్రా ఖచ్చితంగా ఆడతాడు. కానీ అర్ష్‌దీప్ సింగ్ ఆడటం సందేహాస్పదంగా ఉంది. భారత జట్టు ఆల్ రౌండర్‌ను వదులుకుంటేనే అర్ష్‌దీప్ సింగ్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చవచ్చు. అర్ష్‌దీప్ లేకుండా బుమ్రా మాత్రమే ఆడుతున్నట్లయితే, పవర్‌ప్లేలో బుమ్రా 3 ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంది. హార్దిక్ 1, అక్షర్ 1, బుమ్రా 3, వరుణ్ 1 కలయికతో భారత జట్టు పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తోంది. ఇందులో హార్దిక్ 2 ఓవర్లు బౌలింగ్ చేయగలడు. అదే సమయంలో, వారు శ్రీలంక మ్యాచ్‌లో పవర్‌ప్లేలో బౌలింగ్ చేయని వరుణ్ చక్రవర్తిని పవర్‌ప్లేలో బౌలింగ్ చేస్తారు. రేపు పవర్‌ప్లేలో వరుణ్ చక్రవర్తి బౌలింగ్ చేసినా చేయకపోయినా, అతను నిలకడగా పరుగులు ఇచ్చి 2–3 మిడిల్ ఆర్డర్ వికెట్లు తీస్తే, భారత జట్టు గెలవడం ఖాయం.





## భారత ఆర్చర్ శీతల్ దేవి

# స్వర్ణ పతకం

వరల్డ్ పారా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారత ఆర్చర్ శీతల్ దేవి స్వర్ణ పతకం సాధించింది. ఈ విజయంతో సరికొత్త చరిత్రను లిఖించింది. సౌత్‌కొరియాలోని గ్వాంగ్జు వేదికగా జరుగుతున్న వరల్డ్ పారా ఆర్చరీ 2025 ఛాంపియన్‌షిప్‌లో మహిళల వ్యక్తిగత కాంపౌండ్ విభాగంలో శీతల్ దేవి విజేతగా నిలిచి స్వర్ణం పతకం గెలిచింది. పుట్టకతోనే చేతులు లేకున్నా.. శీతల్ దేవి కాళ్లు, నోటి సాయంతో విల్లు విసరగలదు. ఫైనల్లో వరల్డ్ నెంబర్ వన్ ప్లేయర్‌ను శీతల్ దేవి ఓడించింది. ఉత్కంఠగా సాగిన ఈ ఫైనల్లో శీతల్ దేవి 146–143 తేడాతో టర్కీకి చెందిన వరల్డ్ నంబర్ వన్ పారా ఆర్చర్ ఓజ్నూర్ క్యుర్ కీర్తిని ఓడించింది. తొలి రౌండ్ 29–29తో టై కాగా.. రెండో రౌండ్‌లో శీతల్ దేవి మూడు పర్ఫెక్ట్ 10 పాయింట్స్ సాధించి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.ఆ తర్వాత చివరి వరకు అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. ఆఖరి రౌండ్‌లోనూ మూడు సార్లు 10 పాయింట్స్ సాధించి విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ ఛాంపియన్‌షిప్‌లో శీతల్ దేవి సాధించిన మూడో పతకం ఇది. గతంలో ఆమె దోమన్ కుమార్‌తో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో కాంస్య పతకం, సరితతో కలిసి మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో సిల్వర్ మెడల్ గెలుచుకుంది. అంతేకాకుండా 2023 వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఓస్నూర్ క్యుర్ కీర్తిపై ఎదురైన పరాజయానికి తాజా విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. ఫోకోమెలియా అనే అరుదైన వ్యాధి కారణంగా చేతులు లేకుండా జన్మించిన శీతల్ దేవి ప్రయాణం స్ఫూర్తిదాయకం. 2019లో కిష్త్వార్‌లో జరిగిన యువజన కార్యక్రమంలో భారత సైన్యంలోని రాష్ట్రీయ రైఫిల్స్ ఆమె ప్రతిభను గుర్తించింది. ఆ తర్వాత అభిలాషా చౌదరి, కుల్దీప్ వాధ్వాన్ ఆధ్వర్యంలో శిక్షణను ప్రారంభించింది. తన పాదాలు, నోటిని ఉపయోగించి విల్లును విసరడం ఆమెకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. దాంతో త్వరగానే అంతర్జాతీయ స్థాయిలో ఆడే అవకాశం దక్కింది.ఆసియా పారా గేమ్స్ 2022లో శీతల్ దేవి రెండు స్వర్ణాలు, ఒక రజత పతకం సాధించింది.


# కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ఫామ్

ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ఈ టోర్నమెంట్‌లో అజేయంగా దూసుకుపోతోంది. ఫైనల్‌లో పాకిస్తాన్‌తో తలపడనుంది. శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించడంలో కుల్దీప్ కీలక పాత్ర పోషించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో భారత స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తన అద్భుతమైన ఫామ్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నాడు. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని టీమిండియా ఈ టోర్నమెంట్‌లో ఏ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా దూసుకుపోతోంది. ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో టైటిల్ కోసం తలపడనుంది. శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో బ్లూ టీమ్ ఒక సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. ఈ మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది, అక్కడ భారత్ మూడు పరుగులు ఛేదించి విజయం సాధించింది.



శ్రీలంకపై భారత్ సాధించిన ఈ విజయంలో ప్రధాన హైలైట్‌లలో ఒకటి స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుత ప్రదర్శన. నాలుగు ఓవర్లు బౌలింగ్ చేసిన కుల్దీప్, 31 పరుగులు ఇచ్చి ఒక వికెట్ పడగొట్టాడు. ఈ ప్రదర్శనతో 30 ఏళ్ల కుల్దీప్, ప్రస్తుత ఆసియా కప్ 2025లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు.ఈ మ్యాచ్‌కు ముందు కుల్దీప్, అబ్జద్ జావేద్ చెరో 12 వికెట్లతో టోర్నమెంట్‌లో సంయుక్తంగా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌లుగా ఉన్నారు. అయితే, శ్రీలంక మ్యాచ్‌లో కుల్దీప్ తీసిన ఒక వికెట్‌తో అతని మొత్తం వికెట్ల సంఖ్య 13కి చేరుకుంది, దీంతో అతను ఇప్పుడు ఒంటరిగా టాప్ స్థానంలో ఉన్నాడు. ఫైనల్‌లో కూడా కుల్దీప్ మాయాజాలం కొనసాగితే, భారత్‌కు తిరుగుండదు.2025 ఆసియా కప్ చివరి గేమ్ అయిన శ్రీలంకపై సూపర్–ఓవర్ విజయం సాధించిన తర్వాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన జట్టు ప్రదర్శనపై మాట్లాడారు. ఇరు జట్లు చెరో 202 పరుగులు చేసిన తర్వాత, మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. అక్కడ భారత్ మూడు పరుగులు ఛేదించి విజయం సాధించింది.మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెజెంటేషన్ వేడుకలో సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. “ఇది ఫైనల్ మ్యాచ్‌లా అనిపించింది. రెండవ ఇన్నింగ్స్‌లో ఫస్ట్ హాఫ్ తర్వాత మా అబ్బాయిలు చాలా అద్భుతమైన నైపుణ్యాన్ని చూపించారు.

# ది ప్యారడైజ్ మూవీలో మోహన్‌బాబు




కథానాయకుడు నాని - దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరోసారి ది ప్యారడైజ్ మూవీలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. 'ది ప్యారడైజ్' అంటూ విభిన్న కథతో రానున్నారు. ఈ సినిమాలో అగ్ర నటుడు మోహన్ బాబు ఉన్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన లుక్‌ను రిలీజ్ చేశారు. ఇందులో మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా కనిపించనున్నట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేశారు. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ లుక్‌లో మోహన్‌బాబు కనిపిస్తున్నారు. ఆయన పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నట్లు- చిత్రబృందం తెలిపింది. ఇక ఇందులో నాని కూడా ఇప్పటివరకూ చూడని డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్న విషయం తెలిసిందే. నాని 'జడల్' పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 26న ఈ సినిమా ప్రేక్షకులను పలకరించనుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీతోపాటు-... మొత్తం 8 భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. తిరుగుబాటు-, నాయకత్వంతో పాటు- తల్లీకొడుకుల అనుబంధం కథకు కీలకంగా నిలవనున్నట్లు- ఇప్పటివరకూ విడుదలైన ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది.




# గాడ్ ఆఫ్ ఫియర్...
## దేవర-2 పై అధికారిక ప్రకటన

యంగ్ -టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన చిత్రం దేవర. గతేడాది సెప్టెంబర్ 27న రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి కొరటాలకు సూపర్ కంబ్యాక్ సినిమాగా నిలిచింది. అలాగే బాలీవుడ్ హాట్ బ్యూటీ- జాన్వీ కపూర్ కు టాలివుడ్ లో తొలి సినిమాతోన బ్లాక్ బస్టర్ ను తన ఖాతలో వేసుకుంది. రాజమౌళి సెంటిమెంట్ ను సైతం బ్రేక్ చేసిన హీరోగా ఎన్టీఆర్ సెన్సేషన్ చేసారు. కాగా ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని గతంలోనే ప్రకటించారు. అయితే ఎన్టీఆర్ లైనప్ ను పరిశీలిస్తే దేవర 2 ఉండదనే చర్చ నడించింది. కానీ ఎట్టి పరిస్థితుల్లో దేవర 2 ఉంటుందని ప్రకటించడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అయ్యారు. ఇదిలా ఉండగా నేడు ఈ సినిమా రిలిజ్ అయి సంవత్సరం అయిన సందర్భంగా దేవర 2 గురించి కీలక ప్రకటన చేసారు మేకర్స్. ఈ సారి గాడ్ ఆఫ్ ఫియర్ రాబోతున్నాడు దేవర 2 కు రెడీ అవండి అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఈ ప్రకటనతో నందమూరి ఫ్యాన్స్ జోష్ రెట్టింపయింది. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమా షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆ తర్వాత జైలర్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా చేయాల్సి ఉంది. అలాగే త్రివిక్రమ్ తో కూడా సినిమా చేయబోతున్నాడు. మరి ఈ గ్యాప్ లో దేవర 2 ను ఎన్టీఆర్ ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. మరోవైపు దర్శకుడు కొరటాల దేవర 2 స్క్రిప్ట్ వర్క్ ను ఫినిష్ చేసే పనిలో ఉన్నాడు.



# ఈ అవకాశం కలలో కూడా ఊహించలేదు
## కాంతారా చాప్టర్-1 నటి రుక్మిణీ వసంత్

'కాంతార చాప్టర్ 1'లో నటించే అవకాశం వస్తుందని నేను కలలో కూడా ఊహించలేదని నటి రుక్మిణీ వసంత్ అన్నారు. 'కాంతార చాప్టర్ 1'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి రుక్మిణి వసంత్. రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు. నేను నటించిన 'సప్తసాగరాలు దాటి', 'ఏస్' చిత్రాలను రిషబ్ శెట్టి చూశారు. వాటి ప్రీమియర్స్‌కు వచ్చి నా నటనను మెచ్చుకున్నారు. ఇదంతా ఆయన నా ప్రీమియర్స్ చూసి ఇందులో ఛాన్స్ ఇచ్చారని నేను భావిస్తున్నా. కాంతార టీ-మ్ నాకు ఫోన్ చేసి ఇందులో భాగం అవుతారా అని అడిగినప్పుడు నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను. ఈ సినిమా 4,5 శతాబ్దాల మధ్య జరిగే కథ. అప్పటి పరిస్థితులకు తగినట్లు- వాటిని అర్థం చేసుకుంటూ నటించాలి. అలాగే దీనికోసం గుర్రపు స్వారీ, కత్తి యుద్ధంలలో శిక్షణ పొందడం ఎంతో సరదాగా అనిపించింది. కొన్ని యాక్షన్ సన్నివేశాలు చేశానని రుక్మిణి తెలిపారు. కొన్ని సందర్భాల్లో రిషబ్ శెట్టిని చూసి ఆశ్చర్యపోయినట్లు- తెలిపారు. నటు-డిగా, దర్శకుడిగా ఆయన ప్రతి విషయాన్ని క్షుణంగా పరిశీలిస్తారని ప్రశంసలు కురిపించారు. ఇక తాను ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కాంబోలో రానున్న సినిమా, యశ్ టాక్సిక్ గురించి ఇప్పుడే ఏం చెప్పలేనని అన్నారు. తాను కెరీర్‌లో ఏ ఆఫర్‌నూ వదులుకోలేనని చెప్పారు.

# శరవేగంగా లెనిన్ చిత్రీకరణ
## శ్రీలీల ప్లేస్‌లో భాగ్యశ్రీ బోర్సే


అఖిల్ అక్కినేని హీరోగా వస్తున్న చిత్రం లెనిన్. వినరో భాగ్యం విష్ణు కదా ఫేమ్ మురలీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఆ మధ్య రిలీజ్ లెనిన్ గ్లిమ్స్ సినిమాపై ఆడియెన్స్ లో క్యూరియాసిటిని పెంచింది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా మొదట శ్రీలీలను తీసుకున్నారు మేకర్స్. కొంత పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కానీ బాలీవుడ్ సినిమా కోసం లెనిన్ కు డేట్స్ ఇవ్వడంలో డిలే చేస్తుండడంతో ఆమెను ఈ సినిమా నుండి తప్పించి ఆ పోర్షన్ ను రీ షూట్ చేసారు మేకర్స్. శ్రీలీలతో కేవలం ఎనిమిది రోజుల షూట్ మాత్రమే చేసారు. ఆమె ప్లేస్ లో భాగ్యశ్రీ బోర్స్ ని అఖిల్ సరసన హీరోయిన్ గా తీసుకున్నారు. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ యాక్షన్ డ్రామా ఇప్పటికే 80శాతం షూటింగ్ పూర్తయింది, చివరి షెడ్యూల్ ఈ నెలలో ప్రారంభమవుతుంది. -క్లైమాక్స్ సన్నివేశాలతో పాటు- ప్యాచ్ వర్క్ ను అక్టోబర్ నాటికి ఫినిష్ చేసేలా షెడ్యూల్ ప్లాన్ చేసారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఏడాది రిలీజ్ చేయాలని భావిస్తున్నారు. వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది నవంబరు 17న లెనిన్ ను రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్టు- తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే షూటింగ్ ను జెట్ స్పీడ్ లో చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని అఖిల్ పట్టుదలగా ఉన్నాడు.

------



# ట్రిపుల్ ఎక్స్..సీక్వెల్‌లో దీపికా పడుకొణె

తుపాకులు.. అమ్మాయిలు.. రెండూ ఒకటే. ధైర్యంగా ప్రపంచాన్ని ఎదుర్కొంటాయి అంటూ 'ట్రిపుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్' అనే తన తొలి హాలీవుడ్ సినిమాతో అదరగొట్టింది బాలీవుడ్ తార దీపికా పదుకొణె. డీజే కరుసో తెరకెక్కించారు. ఈ స్పై యాక్షన్ చిత్రంలో విన్ డీసెల్, నినా డోబ్రేవ్, రూబీ రోజ్
తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2017లో విడుదలై భారీ వసూళ్లతో రికార్డు సృష్టించిన ఈ సినిమాకు ఇప్పుడు సీక్వెల్ రాబోతున్నట్లు- తెలుస్తోంది. ఇందులో కూడా దీపికా పదుకొణె భాగం కానున్నట్లు- సమాచారం. ఈ కొనసాగింపు సినిమా చిత్రీకరణను దీపిక కోరిక మేరకు ముంబయిలో ప్రారంభించాలని సన్నాహాలు చేస్తుంది చిత్రబృందం. తన



# 'కాంతార' వేడుకకు ఎన్టీఆర్..
## హైదరాబాద్ లో గ్రాండ్ ఈవెంట్

పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో వస్తున్న 'కాంతార: ఏ లెజెండ్' చిత్రం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. కన్నడలో సంచలనం సృష్టించిన 'కాంతార'కు ప్రీక్వెల్ గా వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తెలుగు ప్రేక్షకులకు ఓ అదిరిపోయే అప్డేట్ ను చిత్రబృందం అందించింది. ఈ సినిమా తెలుగు ప్రీ రిలీజ్ వేడుకకు 'మ్యాన్ ఆఫ్ మాసెస్' జూనియర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. హైదరాబాద్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ వేదికగా రేపు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు ఈ ఈవెంట్ ను గ్రాండ్‌గా నిర్వహించనున్నారు. ఇటీవలే రెబల్ స్టార్ ప్రభాస్ చేతుల మీదుగా

